ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
బుధవారం 30 ఆగస్టు 2017



20

మహిళా చైతన్యంతోనే రాష్ట్రాభివృద్ధి



భిక్కనూరులో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు జూపల్లి, పోచారం

- ఉపాధిహామీలో పనులు చూపించకుంటే అధికారులే కూలి చెల్లించాలి
- 70 ఏళ్లలో చేయని అభివృద్ధి మూడేళ్లలోనే జరిగింది
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వివరాలు 8లో..



బ్యాంకుల ద్వారా ఉపాధి కూలి

గ్రామాల్లో ఉపాధి కల్పించేందుకు.. వలసలను నిరోధించేందుకు.. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో పారదర్శకత పాటించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. అవకతవకలకు చెక్ పెట్టేందుకు ఆధార్ అనుసంధానం, పోస్టాఫీసుల ద్వారా కూలి చెల్లింపులు, జియో ట్యాగింగ్ వంటి నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టింది. అయితే ఇప్పుడు కూలీలు డబ్బుల కోసం పోస్టాఫీసుల వద్ద గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. కొందరికి బయోమెట్రిక్ పద్ధతిలో వేలి ముద్రలు పడకపోవడంతో డబ్బులు చెల్లించడం లేదు. అయితే వీటిని అధిగమించేందుకు బ్యాంకుల ద్వారా కూలి చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఉపాధి హామీ కూలీలకు బ్యాంకు ఖాతాలను తెరిచే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

- ఉపాధి నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేయనున్న ప్రభుత్వం
- కూలీల బ్యాంకు ఖాతా వివరాల సేకరణ
- పూర్తయిన ఆధార్ అనుసంధానం
- డిసెంబర్ కల్లా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు
- జిల్లాలో 3.96 లక్షల మంది ఉపాధి కూలీలు



8

ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే..

ఆటలు ఎంతో అవసరం

- చదువు పేరుతో ఫిజికల్ ఫిట్‌నెస్ మర్చిపోతున్నారు
- డిప్రెషన్‌కు శారీరక శ్రమ లేకపోవడమే కారణం
- కలెక్టర్ సత్యనారాయణ
- ఉమ్మడి జిల్లాల జూనియర్ ఇంటర్ కళాశాలల క్రీడలు ప్రారంభం

వివరాలు 20లో..



20

మాగోడు.. పట్టదా?

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను సర్కారు నిర్లక్ష్యం చేస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాలలు తడిసి ముద్దవుతున్నాయి. తరగతి గదులలోకి నీరు చేరడంతో విద్యార్థులు కూర్చోడానికి వీలు లేని పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల తరగతులను నిర్వహించడం లేదు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను సర్వే చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించినా.. నేటికీ చర్యలు శూన్యమే.

- శిథిలావస్థలో పలు ప్రభుత్వ పాఠశాలలు
- వర్షానికి తడిసి ముద్దవుతున్న పట్టించుకునే నాథుడే కరువు
- 333 పాఠశాలల్లో 629 గదుల గుర్తింపు
- శిథిలావస్థలో ఉన్న పాఠశాలల కోసం జూన్‌లోనే సర్వేకు ఆదేశాలిచ్చిన కలెక్టర్
- కలెక్టర్ ఆదేశించినా కదలని పంచాయతీరాజ్ అధికారులు, ఎంఈవోలు
- బిక్కుబిక్కుమంటూ విద్యార్థుల చదువులు
- ఏ మాత్రం పట్టించుకోని పాలకులు, అధికారులు
- ప్రమాదం జరిగితే గానీ స్పందించారా అంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ పాఠశాలలో పరిస్థితి ఇలా

ఇంటర్వ్యూ Interview

2కోట్ల 42లక్షల చేపపిల్లల విడుదలకు ప్రణాళిక

డి.పూర్ణిమ, మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి, కామారెడ్డి



జిల్లాలో 2017 నుండి సంవత్సరానికి గాను 2కోట్ల 42 లక్షల చేప పిల్లలను ప్రాజెక్టు, రిజర్వాయర్, చెరువుల్లో విడుదలకు ప్రణాళిక రూపొందించాం. జిల్లాలోని నిజాంసాగర్, కౌలస్ ప్రాజెక్టులు, సింగీతం రిజర్వాయర్ తో పాటు 449 చెరువుల్లో 2 కోట్ల 42 లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. చేప పిల్లల విడుదలకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది." అని జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి డి.పూర్ణిమ చెప్పారు. 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలను వెల్లడించారిలా..

ఆంధ్రజ్యోతి : జిల్లాలో 2017-18సం.నికి చేప పిల్లల విడుదలకు ప్రణాళిక సిద్ధం చేశారా?

అధికారిణి : జిల్లాలోని నిజాంసాగర్ , కౌలాస్‌నాలా ప్రాజెక్టు, సింగీతం రిజర్వాయర్‌తో పాటు 449 చెరువుల్లో 2 కోట్ల 42 లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో చేప పిల్లల విడుదల ప్రక్రియ ఎప్పటి నుండి ప్రారంభించనున్నారు ?

అధికారిణి : చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బుధవారం సింగూరులో లాంఛనప్రాయంగా ప్రారంభించనున్నాం. త్వరలో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేస్తాం.

ఆంధ్రజ్యోతి : 3 జిల్లాలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు ఎన్ని ఉన్నాయి? ఈ సంఘాల స్వావలంభన కోసం రుణాలు ఏమైనా అందజేశారా ?

అధికారిణి : జిల్లాలోని 141 సంఘాలకు ఐఎఫ్‌డీయస్ పథకం కింద రుణాలను అందజేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది.

ఆంధ్రజ్యోతి : 4 జిల్లాలో మత్స్యపారిశ్రామిక మహిళా సంఘాలు ఎన్ని ఉన్నాయి? ఆ సంఘాలకు వృత్తిపరంగా ఎలాంటి సహాయాన్ని అందించనున్నారు?

అధికారిణి : జిల్లాలో 20 మత్స్యమహిళా పారిశ్రామిక సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సభ్యుల వివరాలను ఇప్పటికే సేకరించాం.

ఆంధ్రజ్యోతి : నిజాంసాగర్ చేప విత్తన కేంద్ర మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయా ? టెండర్ల ప్రక్రియ ఎప్పుడు పూర్తి చేయనున్నారు?

అధికారిణి : నిజాంసాగర్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి పూర్వవైభవం తెచ్చేందుకు 3 కోట్ల 50 లక్షల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. నిధులు మంజూరైతే టెండర్ల ప్రక్రియ చేపడతాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో మత్స్యమార్కెట్ యార్డులు ఎన్ని మంజూరయ్యాయి? ఎక్కడెక్కడ నిర్మాణాలు చేపడుతున్నారు ?

అధికారిణి : జిల్లాలో మత్స్యమార్కెట్ యార్డులు భవానిపేట్, పెద్దమల్లారెడ్డిలకు మంజూరయ్యాయి. 5 లక్షల రూపాయల వ్య యంతో నిర్మాణాలు చేపడతాం. బాన్సువాడ పట్టణంలో ఫిష్ మార్కెట్ నిర్మాణానికి రూ.67లక్షలు మంజూరయ్యాయి. ఈ మార్కెట్ యార్డు నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి అయింది.

ఆంధ్రజ్యోతి : 7 జిల్లాలో మత్స్య హోల్‌సేల్ మార్కెట్ ఎక్కడ నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఏమైనా పంపారా ?

అధికారిణి : జిల్లా కేంద్రంలో మత్స్య హోల్‌సేల్ మార్కెట్ యార్డును నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఈ హోల్‌సేల్ మార్కెట్ యార్డు నిర్మాణం చేస్తే జిల్లా కేంద్రంలో మత్స్యకార్మికులకు తగిన ఉపాధి లభిస్తుంది.

ఆంధ్రజ్యోతి : నిజాంసాగర్ ప్రాజెక్టులో చేపలు వేటాడే మత్స్యకార్మికులకు లైసెన్సు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారా ?

అధికారిణి : నిజాంసాగర్ ప్రాజెక్టులో చేపలు వేటాడే మత్స్య కార్మికులందరికి లైసెన్సులు జారీ చేసేందుకు చర్యలు తీసు కుంటున్నాం. ప్రతీ ఒక మత్స్యకార్మికుడు తప్పకుండా లైసెన్స్‌పొందాలి. లైసెన్స్ పొందకుండా ప్రాజెక్టులో చేపటు వేటాడితే చర్యలు తీసుకుంటాం.

బాన్సువాడ టౌన్

ప్రతిపాదనలకే పరిమితం

● మరమ్మతులకు నోచుకోని టిన్‌రెగ్యూలేటర్ గేట్లు ● పట్టించుకోని అధికారులు

మరమ్మతులకు నోచుకోని టిన్ రెగ్యూలేటర్ గేట్లు



నిజాంసాగర్ : ఉమ్మడి జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రధాన కాలువ టిన్ రెగ్యూలటర్ గేట్ల మరమ్మతు పనులు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. ఈ గేట్లు నిజాంసాగర్ ప్రాజెక్టు, ప్రధాన కాలువ నిర్మాణ దశలోనే నిర్మించారు. ఈ గేట్ల నిర్వాహణ హైడల్ పవర్‌స్టేషన్, ఇరిగేషన్ అధికారుల నిర్వాహణ సక్రమంగా లేని కారణంగా అవి తుప్పు పట్టిపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో అవి మొరాయించి నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి ప్రధాన కాలువలోనికి నీరు విడుదల చేస్తే ఈ గేట్ల ద్వారా వృథాగా నీరు పోతు మంజీరా నదిలో కలిసి పోతన్నాయి. దాదాపు 80సంవత్సరాలు గడిచిన ఈ గేట్లకు మరమ్మతులు చేయాలన్న ఆలోచన అధికారులకు లేకుండా పోయింది. ఏళ్ళ కిందట ఈ టిన్ రెగ్యూలెటర్లు తుప్పు పట్టిపోవడంతో గేట్లను మరమ్మతులు చేయకుండా కొన్ని గేట్ల స్థానంలో సిమెంట్‌వాల్ నిర్మాణం చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. ప్రతీ సంవత్సరం ఈ టిన్‌రెగ్యూలేటర్ల మరమ్మత్తులు చేసేందుకు ఏళ్ల నుండి ప్రతిపాదనలు రూపొందిస్తున్నా నిధులు మంజూరు కాకపోవడం గమనార్హం. హైడల్ పవర్ స్టేషన్ అధికారులు ప్రతి ఖరీఫ్ సీజన్‌లో ఈ గేట్లను పరిశీలిస్తున్నారే తప్ప తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టలేకపోతున్నారు. ఈ గేట్లు మ్యానువల్ పద్ధతిలో ఏర్పాటు చేసినప్పటికి గేట్ల పరికరాలు శిథిలావస్థకు చేరడంతో అవి దొంగల పాలయ్యాయి. అయినా అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని టిన్‌రెగ్యూలెటర్ల గేట్లతో పాటు ప్రధాన కాలువ ఉన్న గేట్లకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు జాప్యం చేయకుండా మరమ్మతులపై దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.



గేట్లు తుప్పు పట్టిపోయిన దృశ్యం

1386 అడుగులకు చేరిన నిజాంసాగర్ నీటిమట్టం



నిజాంసాగర్ ప్రాజెక్టులోకి చేరిన వరద నీరు

నిజాంసాగర్ : నిజాంసాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వచ్చి చేరుతోంది. మంగళవారం నాటికి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి మంజీరా వెంట 1723క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో 1405 అడుగులకు గాను 1386 అడుగుల నీటి సామర్థ్యానికి చేరుకుని, 2.647టీఎంసీల నీరు నిల్వ ఉందని ప్రాజెక్టు నిర్వాహణ అధికారి దత్తాత్రేయ తెలిపారు. సింగూరు ప్రాజెక్టులోకి 8849 క్యూసెక్కుల వరద నీరు వస్తూ ఉండడంతో ప్రాజెక్టులో నిల్వలు పెరుగుతున్నాయి. ప్రాజెక్టు గరిష్ట నీటి సామర్థ్యం 525.600 మీటర్లకు గాను 521.850 మీటర్లకు చేరుకుని 21.107టీఎంసీల నీరు ఉంది.

● పొంగిపొర్లుతున్న పోచారం ప్రాజెక్టు

నాగిరెడ్డిపేట: పోచారం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. నీటిమట్టం పూర్తి స్థాయికి చేరడంతో మంగళవారం ఉదయం నుంచి పొంగిపొర్లుతోంది. పోచారం ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు(1.820) టీఎంసీ కాగా ప్రాజెక్టు సోమవారం నాడే 20.5ఫీట్లు(1.820) టీఎంసీలతో పూర్తిస్థాయిలో నిండిపోయింది. సోమవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా లింగంపేట వాగు ద్వారా ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు కట్టపై నుంచి పొంగిపొర్లింది. మంగళవారం మధ్యాహ్నం వరకు పోచారం ప్రాజెక్టులో లింగంపేట వాగు నుంచి 1019 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి ఖరీఫ్ సాగు కోసం 270 క్యూసెక్కుల్ల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు కట్టపై నుంచి 740 క్యూసెక్కుల నీరు పొంగి పోర్లుతూ వాగు ద్వారా మంజీర నదిలో కలుస్తూ నిజాంసాగర్ ప్రాజెక్టులోకి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతుండడంతో సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రాజెక్టును కామారెడ్డి నీటి పారుదలశాఖ డీఈ బన్సీలాల్, ఎల్లారెడ్డి నీటిపారుదలశాఖ డీఈ వెంకటేశ్వర్లు సందర్శించారు.



పొంగిపొర్లుతున్న పోచారం ప్రాజెక్టు

ఆధ్యాత్మికం

వినాయకుడికి గరికతో పూజ చేస్తే కలిగే లాభాలు

బాన్సువాడ టౌన్ : ఏదైన శుభకార్యాన్ని ప్రారంభించే ముందు మొట్టమొదటగా విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీ. అలాంటి వినాయకుడికి గరిక అంటే చాలా ఇష్టం. గరికలో ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు ఆరోగ్య సూత్రాలు కూడా దాగి ఉన్నాయి. గరికతో విఘ్నేశ్వరుడిని పూజిస్తే సమస్త దోషాలు, విఘ్నాలు తొలుగుతాయని పండితులు చెబుతున్నారు. శనీశ్వరుడి వల్ల కలిగే కష్టాల నుంచి బయట పడతారని పేర్కొంటున్నారు. చేపట్టిన పనులు త్వరగా, సానుకూలంగా అవుతాయని, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని, మనశ్శాంతి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. గరిక సూర్యునికి కూడా ప్రీతికరమైనది కావడంతో ఆరోగ్యం ప్రాప్తిస్తుందని పండితులు తెలుపుతున్నారు. గరికతో వినాయకుడిని పూజిస్తే ఆయన అనుగ్రహం లభిస్తుందని పండితులు చెబుతున్నారు.

లీడర్ వాయిస్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



బాన్సువాడ టౌన్ : ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి. సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియమితులైన ఉద్యోగ , ఉపాధ్యాయులకు సీపీఎస్ శాపంగా మారింది. భద్రత లేని జీవనం గడపాల్సి వస్తుంది. ఈ విధానం వల్ల ఉద్యోగి విధి నిర్వహణలో మృతి చెందితే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునే దిక్కు ఉండదు. కనీసం ఆసరా పెన్షన్‌కు సమానమైన పెన్షన్‌కూడా బాధిత కుటుంబాలు పొందలేవు. ప్రభుత్వం సీపీయస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఖిలాఫత్ దివాస్ (సామూహిక సెలవు)ను చేపడ్తున్నాం. ప్రభుత్వం పునరాలోచించి సీపీఎస్ విధానాన్నిరద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలి.

-బాల్‌రాజ్, తపస్ బాన్సువాడ మండల అధ్యక్షుడు

విరిగిన బస్సు స్టీరింగ్ రాడ్.. తృటిలో తప్పిన ప్రమాదం



ప్రమాదానికి గురైన బస్సు



ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో పైకప్పు కూలిన దృశ్యం

జుక్కల్ : ప్రయాణిస్తున్న బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 30 మంది ప్రయాణీకులు సరక్షితంగా దిగిపోయారు. ఈ సంఘటన జుక్కల్ మండల కేంద్రానికి 2 కి.మీ దూరంలో ఉన్నకస్తుర్బా పాఠశాల వద్ద జరిగింది. వివరాలిలా ఉన్నాయి. బాన్సువాడ డిపోకు చెందిన జుక్కల్-హానేగాం బస్సు ఉదయం హానేగాం వెళ్లి తిరిగి బాన్సువాడకు వచ్చే క్రమంలో స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో సుమారు అరకిలీమీటరు వరకు జారుతూ వచ్చిందని అందులో ఉన్న ప్రయాణీకులు తెలిపారు. అయితే డ్రైవరు మాత్రం తన తప్పేమి లేదని డిపోలో మెకానిక్‌లకు నెల రోజుల నుంచి బస్సు కండీషన్ సరిగ్గాలేదని ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని అన్నారు. తాను జాగ్రత్తగానే డ్రైవ్ చేశానన్నాడు.మెకానిక్‌లు పట్టించుకోకపోవడం వల్లనే ఇంతటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డిపో మేనేజర్ కూడా మెకానిక్‌ల గురంచి పట్టించుకొని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే ఘటన మేయిన్‌రోడ్డుపై జరిగితే పరిస్థితులు వేరుగా ఉండేవన్నారు.

కూలిన తహసీల్ కార్యాలయం పైకప్పు...

ఎల్లారెడ్డి టౌన్ :డివిజన్ కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఆవరణలోని పైకప్పు పెచ్చులూడిపడడంతో అటుగా వెళ్లే ప్రజలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. సుమారు 100 ఏళ్ల క్రితం నిర్మించిన నిజాం కాలంనాటి భవణాలు కావడంతో ప్రస్తుతం ఇవికాస్తా శిథిలావస్థకు చేరుకున్నాయి. అయితే మంగళవారం మధ్యాహ్నం సమయంలో తహసీల్ కార్యాలయంలోని ఆవరణలో ముఖద్వారం దగ్గర పైకప్పు నుంచి పెద్ద పెచ్చులు ఊడి పడ్డాయి. దీంతో ఆ పరిసర ప్రాంతంతో పాటూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఒక్కసారిగా భయందోళనకు గురయ్యారు. ఇదివరకు అనేకమార్లు పైకప్పు పెచ్చులూడిపడ్డాయని,వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు మొత్తం కార్యాలయంలో వచ్చి చేరుతుందని అయినా సంభందిత అధికారులు పట్టించుకోకపోవడంతో కార్యాలయానికి వచ్చివెళ్లే ప్రజలు భయందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు మరో ప్రమాదం జరగకముందే కనీసం మరమ్మతులైనా చేయించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రస్తుత తహసీల్ కార్యాలయంలో సబ్ ట్రేజరీ కార్యాలయం కూడా కొనసాగుతుంది. ఈ కార్యాలయం ఆవరణలో కూడా పెచ్చులు ఊడిపడడంతో కార్యాలయానికి పనులపై వచ్చే ప్రజలు భయందోళనను వ్యక్తం చేస్తున్నారు.



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,900
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,500
వెండి	10 గ్రాములకు	రూ. 435



సినిమా గైడ్ కామారెడ్డి

ప్రియా70 ఎంఎం	అర్జున్‌రెడ్డి
ప్రియా 35 ఎంఎం	ఫిదా
శాంతి	వివేకం
దర్శన్	జయ జానకి నాయక

రామారెడ్డిలో ఒకరికి డెంగ్యూ

రామారెడ్డి: మండల కేంద్రంలో ఒకరి డెంగ్యూ వ్యాధి సోకి హైద్రాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన లింగాల సంతోష్‌గౌడ్ అనే వ్యక్తి గత 10 రోజుల నుంచి అస్వస్థతతో ఉండడంతో కామారెడ్డి ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్తే అక్కడి సిబ్బంది చిక్సిత చేసినా రక్తకనాలు రోజురోజుకు క్షీణించడంతో సంతోష్‌గౌడ్‌ను హైద్రాబాద్‌కు మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

వీరాపూర్‌లో నాలుగు గొర్రెల మృతి

బీర్కూర్ : పల్లెలను ఆర్థికంగా పటిష్టపరిచేందు కోసం ప్రభుత్వం కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయాన్ని చేస్తూ ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా గొల్ల,కుర్మలకు గొర్రెలను అందించి వారి ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తుంది. కాగా ప్రభుత్వం అందిస్తున్న గొర్రెలు లబ్ధిదారుడికి చేరిన రెండు, మూడు రోజుల్లోపే మృత్యువాత పడుతున్నాయి. మహారాష్ట్ర,కర్నాటక రాష్ట్రాల నుంచి గొర్రెలను కోనుగోలుచేసి ఇక్కడ లబ్ధిదారులకు అందిస్తున్నారు. ప్రదేశాలు, వాతావరణం మార్పు కావడంతో గొర్రెలు మృతి చెందుతున్నట్లు లబ్ధిదారులు పేర్కొంటున్నారు. మంగళవారం వీరాపూర్‌కు చెందిన ఒక లబ్ధిదారుడి 4 గొర్రెలు మృతి చెందాయి.

ఉప సర్పంచ్‌పై అవిశ్వాసం

రామారెడ్డి: మండంలోని పోసానిపేట ఉపసర్పంచ్ టంకరి రవిపై అవిశ్వాస తీర్మానం చేశారు. మంగళవారం ఆర్డీవో సమక్షంలో వార్డు సభ్యులు 12 మందిలో 11 మంది ఉపసర్పంచ్‌పై చేతులెత్తి అవిశ్వాస తీర్మానం చేశారు. దీంతో ఉపసర్పంచ్ టంకరి రవి పదవిని కొల్పోయారు. తదుపరి ఉపసర్పంచ్‌ని 10 రోజుల్లో ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి నర్సయ్య, సర్పంచ్ దార రాజవ్వ, వీఆర్వో లక్ష్మి నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జనాభా ప్రాతిపదికన
పంచాయతీ కార్యదర్శుల నియామకం

● రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి

కామారెడ్డి రూరల్ : జనాభా ప్రాతిపదికన గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నియామకం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం కామారెడ్డిలో నిర్వహించిన వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి పంచాయతీ వ్యవస్థపై మాట్లాడినప్పుడు పై సందర్భంగా అన్నారు. ఆంధ్రజ్యోతి మినీలో పతాక శీర్షికన ప్రచురితమైన 'ఇంచార్జీల పాలన ఇంకెన్నాళ్లు' అనే కథనానికి ఆయన స్పందించారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శుల ఖాళీలపై పూర్తి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన పంచాయతీ కార్యదర్శులను నియమించేందుకు చేపట్టాల్సిన ప్రక్రియ సైతం ప్రారంభమైందన్నారు. త్వరలోనే పంచాయతీ కార్యదర్శుల నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి: డీఈవో




మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

దోమకొండ: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చూడానలి డీఈవో మధన్ మోహన్ అన్నారు. బీబీపేట్ మండలంలోని సీతారాంపల్లి గ్రామ శివారులో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం మంచి భోజనం అందిస్తునార లేదా అన్ని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మధ్యాహ్న భోజన ఎజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిచాలని, ప్రతీ రోజు తాజా కూరగాయలనే వంటకు ఉపయోగించాలన్నారు. విద్యార్థులకు ప్రతీ రోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సంజీవ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంప్‌ను పట్టుకున్న అధికారులు

తాడ్వాయి: మండలంలోని చిట్యాల గ్రామ శివారులో నక్కల కుంట ప్రాంతంలో ఉన్న ఇసుక డంప్‌ను మంగళవారం పట్టుకున్నట్లు తాడ్వాయి తహసీల్దార్ బాసిత్ తెలిపారు. నక్కల గుంట ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు 5 ట్రాక్టర్ల ఇసుకను డంప్‌గా ఉంచారని ఆయన తెలిపారు.ఈ ఇసుకను స్వాధీనం చేసుకోని ట్రాక్టర్‌లలో తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన వివరించారు. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



••• ప్రాజెక్టుల సమాచారం •••

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,070.50	90.31	29.934	16,642	50
నిజాంసాగర్	1,405.00	1,385.75	17.802	2.573	1643	509

కేకేవై రోడ్డుపై అడుగడుగునా గుంతలే

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు



కామారెడ్డి-సిరిసిల్లా రహదారిపై ఏర్పడిన గుంతలు

కామారెడ్డి రూరల్ : కరీంనగర్-కామారెడ్డి-ఎల్లారెడ్డిలను కలిపే (కేకేవై) ప్రధాన రోడ్డు కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామం నుంచి మొదలుకొని కామారెడ్డి మీదుగా తాడ్వాయి మండలం కృష్ణాజీవాడి శివారు వరకు పూర్తిగా గుంతల మయంగా మారింది. మూడు జిల్లాల కూడలి అయిన కామారెడ్డి నుంచి రాజన్న సిరిసిల్లా, కరీంనగర్‌కు నిత్యం ద్విచక్ర వాహనాలతో పాటు బస్సులు, ఇతర వాహనాలు వేలాదిగా ప్రయాణిస్తుంటాయి. అయితే ఈ రోడ్డుపై పూర్తిగా గుంతల మయం కావడంతో వాహనాలు త్వరగా చెడిపోతుండడంతో పాటు అందులో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కామారెడ్డి మండల శివారులోని రోడ్డుపై గల గుంతలను పూడ్చివేయాలని ఇదివరకే రెండు మండల సర్వసభ్య సమావేశాల్లో సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్వయాన ప్రజాప్రతినిధులే పేర్కొంటున్నారంటే సమస్యను అర్థం చేసుకోవచ్చు. రోడ్డు విషయమై అడిగిన ప్రతీసారి కొత్త రోడ్డు మంజూరైందని, త్వరలోనే ప్రారంభమవుతుందని దాటవేత సమాధానాలు చెబుతున్నారే తప్ప చేసేది లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త రోడ్డు దేవుడు ఎరుగు కానీ కనీసం గుంతలు పడి చోట్ల మరమ్మతులైనా చేపడితే బాగుంటుందని, ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి కనీసం గుంతలను పూడ్చివేయాలని కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


సంతోష్‌కుమార్, ఎస్సై, దేవునిపల్లి

ఆంధ్రజ్యోతి: గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలని మండపాల నిర్వహకులకు అవగాహన కల్పిస్తున్నాం. అలాగే మండపాల నిర్వాహకులు ప్రతీ రోజు మండపాల వద్ద ఉండాలని తెలుపుతున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో వినాయక నిమజ్జనం వరకు పోలీసు భద్రత ఎలా చేపడుతున్నారు?

ఎస్సై: వినాయకులను ఏర్పాటు చేసిన నాటి నుంచి నిమజ్జనం వరకు ప్రతీ రోజు పోలీసులు గ్రామానికి ఇద్దరి చొప్పున వెళ్తున్నారు. మండపాల నిర్వాహకులతో మాట్లాడుతూ ఎమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మండపాల వద్ద సౌండ్ సిస్టమ్స్‌ను ఉపయోగిస్తున్నారా?

ఎస్సై: గణేష్ మండపాల వద్ద సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదు.కాకపోతే మండపాల వద్ద భక్తి పాటల కోసం ఉపయోగించుకోవచ్చని చెబుతున్నాం. మండపాల నిర్వహకులు భక్తి శ్రద్ధలతో ఉండాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండపాల్లో చెడువ్యసనాలకు పాల్పడితే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: గణేష్ మండపాల వద్ద ఎవరైనా పేకాట, మద్యం, అకతాయి పనులు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలుపుతున్నాం. చెడువ్యసనాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తాం.

- కామారెడ్డి రూరల్

హలో.. హలో..

కామారెడ్డి మున్సిపల్ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ చైర్‌పర్సన్	..	9849747047
వైస్ చైర్మన్	..	9848278690
మున్సిపల్ కమిషనర్	..	9849907825
ఏఈ	..	9849907822
ఆర్ఐ	..	8331895732
టీపీవో	..	9849907824

కామారెడ్డికి అదనంగా 50 పడకల ఆస్పత్రి మంజూరు

- ఆస్పత్రి నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేసిన సీఎం: ప్రభుత్వ విప్

కామారెడ్డి: కామారెడ్డిలో ప్రభుత్వ ఆస్పత్రికి అదనంగా మరో 50 పడకల ఆస్పత్రిని ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మంజూరు చేసినట్లు ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ తెలిపారు. ఈ ఆస్పత్రి కొత్త భవనం నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ ఆస్పత్రిలో డయాల్సిస్ కేంద్రం మంజూరైందని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు మంచి వైద్య సౌకర్యాలు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కామారెడ్డికి అదనంగా 50 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారన్నారు. చిన్న పిల్లల వైద్యం కోసం ఆస్పత్రిలో మరమ్మతులు జరుగుతున్నాయని తెలిపారు. మహిళ ప్రసవం కోసం అదనంగా 50 పడకల ఆస్పత్రిని ముఖ్యమంత్రి మంజూరు చేయడంతో నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలను తెలిపారు. సీఎం రిలీఫ్ పండ్ కింద తొమ్మిది మందికి రూ.4.40లక్షల చెక్కులను ప్రభుత్వ విప్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ముజీబుద్దీన్, నిట్టు వేణుగోపాల్‌రావు, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు మామిండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి ఇప్ప శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అర్చిత్‌గౌడ్, గైని శ్రీనివాస్‌గౌడ్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజలో పాల్గొన్న భక్తులు

రామారెడ్డి: మండల కేంద్రంలోని ఇస్సన్నపల్లిలో వేలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న కాలభైరవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి అర్చనలు, హోమాలు, సింధూర పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి భజన కీర్తనలు ఆలపించి అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహనాధికారి శ్రీరాం రవీందర్‌గుప్తా, ఆలయ కమిటీ చైర్మన్ గంజిసతీష్‌గుప్తా, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సురేందర్,ఆలయ మండలి ధర్మకర్తలు కందూరి చిన్న లింబాద్రి, బద్ద నర్సయ్య, భైరయ్య, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, మనిష్ శర్మ, ఆలయ మాజీ చైర్మన్ కూకుట్ల బాల్‌నర్సయ్య, నాయకులు పడిగెల శ్రీనివాస్, ఎంపీటీసీ నామాల యాదగిరి,రాజేందర్‌గౌడ్, సిద్దిరాములు పాల్గొన్నారు.

మద్నూర్‌లో చనిపోయిన గొర్రెలు ప్రభుత్వానివి కావు

- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్

కామారెడ్డి రూరల్ : మద్నూర్ మండలంలో చనిపోయిన గొర్రెలు ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం కింద పంపిణీ చేసినవి కావని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్నూర్ మండలంలో సోమవారం ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు మృతి చెందుతున్నాయని కొందరు రాస్తారోకో చేశారు. రాస్తారోకో చేసిన వారిలో ప్రభుత్వ పరంగా గొర్రెల యూనిట్లు పొందిన వారు లేరని ఆయన తెలిపారు. చనిపోయిన రెండు గొర్రెలు కూడా ప్రభుత్వం సబ్సిడీపై అందజేసినవి కావని, వాటికి చెవి ఇన్సూరెన్స్ ట్యాగ్‌లు లేవన్నారు. గొర్రెల పెంపకం దారులకు సంబంధం లేనివారు కావాలనే ప్రభుత్వ పథకంపై ఏదో ఒక సాకుతో వక్రీకరించడానికి రాస్తారోకో చేశారే తప్ప చనిపోయిన గొర్రెలు ప్రభుత్వం పంపిణీ చేసినవి కావని తెలిపారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

కామారెడ్డి కల్చరల్ : హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లాలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో మదన్‌మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, సభ్యులు వెంకటేశ్, అనిల్, శ్రీనివాస్, శంకర్, సాయిలు, నర్సింలు, మనోహర్ తదితరులుపాల్గొన్నారు. కాగా హాకీ అండర్-17 బాలికల్లో ప్రథమ బహుమతి టేక్రియాల్‌కు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు మనోహర్ తెలిపారు.

ప్రారంభమైన కాళేశ్వరం సర్వే పనులు

తాడ్వాయి: మండలంలోని చందాపూర్ గ్రామంలో మంగళవారం కాళేశ్వరం సర్వే పనులు ప్రారంభమయ్యాయి. అధికారులు గ్రామానికి చేరుకోని సర్వే పనులు నిర్వహిస్తున్నారు. గతంలో ప్రాణహిత చెవెళ్ల పథకంలో అధికారులు గుర్తించిన కాలువ సర్వేలో అధికారులు తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. 80ఫీట్ల వెడల్పుతో వెళ్తున్న కాలువ సర్వేను అధికారులు నిర్వహిస్తున్నారు. మండలంలోని సంగోజివాడి, చందాపూర్, తాడ్వాయి, దేవాయిపల్లి గ్రామాల శివారుల మీదుగా కాలువ సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ జేఈ ప్రవీన్, సర్వేయర్లు మోహణ్, నాగేందర్, వీఆర్వో జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

రామారెడ్డి: మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన బండి రాములు అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చికిత్సల నిమిత్తం జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు రూ.17,500లను సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారెడ్డి రాజిరెడ్డి, సోసైటీ చైర్మన్ దశరథ్‌రెడ్డి, సర్పంచ్ దారా రాజవ్వ, ఈవో నర్సయ్య, కారోబార్ శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో చెక్కులను పంపిణీ చేసిన జడ్పీటీసీ

మాచారెడ్డి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాచారెడ్డి జడ్పీటీసీ గ్యార లక్ష్మీపెద్దసాయిలు చేతుల మీదుగా అందజేశారు. అరేపల్లి గ్రామానికి చెందిన నర్సయ్యకు రూ.39వేలు, ఘన్‌పూర్‌కు బుజ్జికి రూ.1.25 లక్షలు, ఎల్లంపేట గ్రామానికి చెందిన బాలయ్యకు రూ.60వేలు, పరిద్‌పేట్ గ్రామానికి చెందిన వెంకట్‌రాములుకు రూ.19వేలు, రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బాల్‌రాజుకు రూ.60వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్‌రాజు, ఎల్లారెడ్డి, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు

కామారెడ్డి కల్చరల్:జిల్లా కేంద్రంలో భక్తులు వినాయకునికి ఘనంగా పూజలు, హోమలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగోవ రోజు అయిన మంగళవారం జిల్లాలోని అధిత్య ఫెడరేషన్, రాంమందిర్‌రోడ్డు, రామసేనా యూత్, బీడీఎస్ఎస్, వీక్లిమార్కెట్ గణేష్ మండపాల్లో ఘనంగా హోమ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కూరిసి సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ గణపతి హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కొన్ని మండపాల్లో దీపారదనలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక దీపదూప నైవేద్యాలను సమర్పించి ప్రత్యేకంగా గరక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వహకులు భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

బస్టాండ్‌లో గుంతలను పూడ్చిన ఆటో యూనియన్ సభ్యులు

లింగంపేట : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ గుంతలతో నరకప్రాయంగా మారింది. దీంతో ప్రయాణికులు అర్టీసీ అధికారులను ప్రజాప్రతినిధులను నిందిస్తున్నా ఎవరు స్పందించకపోవడంతో మంగళవారం ఆటోయూనియన్ నాయకులు గుంతలను పూడ్చి కొంత ఉపశమనం కలిగించారు. ఇప్పటికైనా అర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి వేలాది మంది ప్రయాణించే బస్టాండ్‌ను బాగుచేయాలని మండల ప్రజలు కోరతున్నారు.

ఘనంగా వినాయక శోభాయాత్ర

లింగంపేట : తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని మంగళవారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించిన నిమజ్జనం చేశారు. ఈసందర్బంగా తహసీల్దార్‌తో పాటు సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. నృత్యాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన విధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. రాత్రి పెద్దవాగులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోతీసింగ్, డీటీ గంగాధర్, ఆర్ఐ గణేశ్, వీఆర్‌వోలు, వీఆర్ఏలతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మెటల్ రోడ్లను బీటీ రోడ్లుగా మారుస్తున్నాం



గౌసోద్దీన్, పంచాయతీ రాజ్ ఏఈ

ఆంధ్రజ్యోతి : మండలంలో ఏయే పనులు జరుగుతున్నాయి?

ఏఈ : మండలంలో మెటల్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చే పనులు జరుగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి : మండలంలో ఏఏ రోడ్లు పూర్తయ్యాయి?

ఏఈ : లింగంపేట్, గుర్జాల్, బ్రాహ్మన్‌పల్లి, గౌరారం, తిప్పారం, పేట్‌సంగెం తదితర గ్రామాల్లో పూర్తయ్యాయి.

ఆంధ్రజ్యోతి: ఏఏ గ్రామాల్లో పనులు జరగడం లేదు?

ఏఈ: మండలంలోని గుజ్జుల్ తండా, పంతుల్ నాయక్ తండా, గౌరారం గ్రామాల్లో కొన్ని అనివార్య కారణల వల్ల పనులు ఇంక మొదలు కాలేదు. త్వరలోనే పనులు చేపడతాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటి వరకు ఆర్అండ్‌బీలో ఎన్ని బీటీ రోడ్లు మంజూరయ్యాయి?

ఏఈ: మండలంలోని మొత్తం బీటీ రోడ్ల రెన్యూవల్‌కు 7 కోట్ల 59 లక్షలు మంజూరయ్యాయి. కొత్తగా రోడ్లకు రూ.9.56 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

- గాంధారి

హలో..హలో..

గాంధారి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	- 7095510961
తహసీల్దార్	- 9491036931
ఎంఈవో	- 9440888023
ఏవో	- 8886613154
ఈవో పీఆర్డీ	- 9948537994
ఏఈ హౌసింగ్	- 7799722975

సదాశివనగర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	- 9491036937
ఎంపీడీవో	- 9989050859
ఎస్సై	- 9440795425
ఏంఈవో	- 9490170531
ప్రిన్సిపల్	- 8374677940

చిన్న వర్షాలకే చిత్తడిగా రోడ్డు

- బురదమయంగా ప్రధాన రహదారి
- పట్టించుకోని అధికారులు

గాంధారి: సమస్యలకు నిలయంగా మారిన గాంధారి ప్రధాన రహదారి వర్షం పడితే చాలు ప్రధాన రహదారి పై వర్షపు నీరు మురికి నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. మండల కేంద్రంలో రహదారి పై నడవలేని స్థితిలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న ఆర్‌అండ్‌బి అధికారులు మాత్రం రోడ్డుకు మరమత్తులు చేయడం లేదు. చాలా సార్లు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అయిన ఎవ్వరు పట్టించుకోకవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రదాన రహదారి పై వర్షపు నీరు మురికి నీరు నిలవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.గాంధారిలోని రెండు కిలోమీటర్ల ప్రధాన రహదారి ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరువైపూలా డ్రైనేజీ నిర్మించకపోవడంతో మురికి నీరంతా రోడ్డుపై వచ్చి నిలవడంతో రోడ్డంతా కంపుకోడుతుంది. గాంధారి మండల కేంద్రంలోని 2 కి.మీల రోడ్డు నిర్మాణ పనులు చేయకపోవడంతో నిత్యం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై బురద ఉండడంతో ద్విచక్ర వాహనాలు రోడ్డుపై నిలుపుతున్నారు.దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. ప్రభుత్వం దక్కన్‌దన్ తండా నుంచి ఎక్స్ రోడ్డు వరకు రూ.25లక్షలు మంజూరు చేయడంతో ఈ పనులు కూడా పూర్తయ్యాయి.కాని కేవలం గాంధారిలోనే ఎలాంటి నిర్మాణ పనులు చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు చేసి ప్రధాన రహదారిపై బురద నీరు నిలువకుండా చేయాలని ప్రజలు కొరుతున్నారు.



మండలకేంద్రంలోని ప్రధాన రహదారి దుస్థితి ఇదీ..

జాబ్‌కార్డులు ఉన్న వారందరికీ పని కల్పించాలి

- ఉపాధి పనులకు గ్రామం యూనిట్‌గా నిధుల మంజూరు
- నిర్లక్ష్యం చేసే వారి పై చర్యలు
- రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి: జాబ్ కార్డులు ఉన్న వారందరికి వంద రోజుల పని కల్పిస్తూ ఉపాధి హామీ లక్ష్యం నెరవేరుతుందని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం సాయంత్రం కామారెడ్డి ఈఎస్ఆర్ గార్డెన్‌లో ఉపాధి హామీ, ఐకేపీ, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గత మూడు నెలలకు సంబందించిన ఉపాధి హామీ బకాయిలు రూ.320 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. వాటిని జిల్లాల వారిగా పంపిణీ చేసినట్లు తెలిపారు. త్వరలోనే మహిళా సంఘాలకు వడ్డీ మాఫీకి సంబందించిన డబ్బులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఉపాది హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో బాన్సువాడతో పాటు ఆరు మండలాలు ఉపాధి హామీ పనులు చేయడంలో చాలా వెనుకబడి ఉన్నారని కారణాలను అడిగి తెలుసుకునేందుకు ప్రయత్నించారు. బాన్సువాడ ఎంపీడీవో, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ కార్యదర్శులతో మాట్లాడారు. 60 శాతం పనిలో కేవలం 29 శాతం కూడా జాబ్ కార్డులకు పని కల్పించలేదని కారణం ఏమిటని ప్రశ్నించారు. బాన్సువాడకు చెందిన ఏపీవో పనులు చేసేందుకు కూలీలు ముందుకు రావడం లేదని నిజాంసాగర్ నీరు వదలడంతో వరి పనుల్లో నిమగ్నమయ్యారని చెప్పడంతో మంత్రి ఆగ్రహించారు. అసలు కారణం చెప్పడం లేదంటూ పనులు చేయించడంలో ప్రజా ప్రతినిధులను, గ్రామ మహిళా సమాఖ్య ప్రతినిధులను, యువజన సంఘాల ప్రతినిధులను ఉపాది హామీ పనుల్లో బాగస్వాములను చేయకపోవడంతోనే పనులు కావడం లేదని తెలిపారు. తర్వాత సదాశివనగర్ మండలం ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంటులను పిలిచి ఉపాధి హామీపనులు ఎందుకు కావడం లేదని మంత్రి ప్రశ్నించారు. సదాశివనగర్ మండలం అడ్లూర్‌ఎల్లారెడ్డి, ధర్మారావుపేట్ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో పనులు కాలేదని చెప్పగా లింగంపల్లిలో 503 కార్డులు ఉన్న పనులు ఎందుకు జరగలేదని మంత్రి ప్రశ్నించారు. అక్కడ సోలార్ కంపెనీ పనులకు కూలీలు వెళ్తున్నారని ఉపాది హామీ పనులకు రావడం లేదని చెప్పడంతో మంత్రి అగ్రహించారు.పనులు నిబద్ధతతో చేస్తే ఉపాధి హామీ పనులు జరుగుతాయని అన్నారు. డీఆర్‌డీవో పీడీ చంద్రమోహన్‌రెడ్డిని పనులు జరగని మండలాల తీరు పై సమీక్షించార అని మంత్రి ప్రశ్నించారు. నెలకోసారి కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిస్తున్నామని పీడీ చెప్పడంతో మంత్రి అసహనం వ్యక్తం చేశారు. మాచారెడ్డి మండలం మద్దికుంటలో 2015లో 180 మంది మరుగుదొడ్ల మంజూరు కోసం ఒక్కోక్కరు రూ.900ల చొప్పున చెల్లించిన నేటి వరకు ఒక్క మరుగుదొడ్డి కూడా మంజూరు చేయలేదని ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మాచారెడ్డి ఎంపీడీవో లక్ష్మణ్‌ను, ఏపీవోను, గ్రామ కార్యదర్శి పిలిచి అడుగగా పొంతనలేని సమాచారం ఇవ్వడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరిని ఉపేక్షించేంది లేదని, 24 గంటల్లో పూర్తి నివేదికను తయారు చేసి ఎవరు నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను మంత్రి అదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గంపగోవర్దన్, కలెక్టర్ సత్యానారాయణ, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జేసీ సత్తయ్య, జడ్పీటీసీలు సాయాగౌడ్, నంద రమేష్, గంగ్రద మధుసూదన్‌రావు, లక్ష్మీ, ఎంపీపీలు లద్దూరి మంగమ్మ, రాజమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజమణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు రూ.20 కోట్ల చెక్కును అందజేస్తున్న మంత్రి



కామారెడ్డి సభలో పాల్గొన్న మహిళలు

కేసీఆర్ సీఎం కావడం రాష్ట్రం చేసుకున్న అదృష్టం..

కామారెడ్డి రూరల్ : తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్రం చేసుకున్న అదృష్టమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం కామారెడ్డిలో రూ.కోటితో నిర్మించిన మండల పరిషత్ భవనాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. మహిళా చైతన్యంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా మహిళలు అడుగులు వేయాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. బంగారు తెలంగాణ అంటే రాష్ట్రానికి బంగారాన్ని తాపడం కాదని, ప్రతీ కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుపడితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ఇందులో భాగంగానే కుటుంబాలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆదాయం రావాలంటే సంపాధనే ముఖ్యం కాదని, ఖర్చులు తగ్గిస్తే కూడా ఆదాయం వచ్చినట్లేనన్నారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక కుటుంబంలో రూ.200లు ఉన్న పింఛన్‌ను రూ.వెయ్యికి పెంచడంతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర పథకాల కింద ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా ప్రతిపక్షాలు మంచి చేసినప్పుడు ప్రశంసించడం నేర్చుకోవాలని హితవు పలికారు.అనంతరం మహిళా సంఘాలకు రూ.20 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

మంత్రికి వినతుల వెల్లువ..

జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కామారెడ్డిలో మండల పరిషత్ భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతుల వెల్లువ కొనసాగింది. తమ సమస్యలు, న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని, అభివృద్ధి నిధులు కేటాయించాలని వినతిపత్రాలు అందజేశారు. కామారెడ్డి జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నిట్టు వెంకట్‌రావు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీల పరిధిలోని రిజిస్ట్రేషన్ ఫీజులో వచ్చే వాటా టీడీ (ట్రాన్స్‌ఫర్ డ్యూటీ) మూడేళ్ల నుంచి రావడం లేదని, అలాగే స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ నిదులు కూడా రావడం లేదని పేర్కొన్నారు. పంచాయతీలకు రావాల్సిన నిధులు సకాలంలో విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటిగౌడ్, నర్సింహారెడ్డి, ముల్క రాజు, భూపతి, శంకర్‌గౌడ్, బాల్‌రాజ్, సాయాగౌడ్, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీటీసీల ఫోరం ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. జీవో నం.20 ప్రకారం మండల పరిషత్‌లో జరిగే తీర్మానాలను ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలనలోకి తీసుకుని వ్యవస్థను బలోపేతం చేయాలని, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం 29 అంశాలకు సంస్థలను బదిలీ చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు గంగ్రద మధుసుధన్‌రావు, రాజేశ్వర్‌రావు, తానాజీరావు, రమేశ్, మద్ది సావిత్రీమహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు,వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'


- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'


- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
చెప్పగలరా? : జాతీయం

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

నేతల పనితీరుపై సర్వే ఏజెన్సీల నజర్



(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

రాబోయే ఎన్నికలకు ప్రధాన పార్టీల ఇప్పటి నుంచే కసరత్తును ప్రారంభించాయి. అంచనాలు వేయడంపై దృష్టి సారించాయి. వచ్చే ఎన్నికలలో ఎవరెవరు పోటీ పడుతారు, అధికార పార్టీలో సిట్టింగ్‌లో ఉన్న ప్రతిపక్ష పార్టీల నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయాలపై కేంద్ర ఏజెన్సీల ద్వారా ఈ సర్వే కొనసాగుతోంది. ప్రైవేటు సర్వే పేరుతో నిర్వహిస్తున్న ఢిల్లీలోని ఒక ఏజెన్సీ తమకు పని అప్పగించిందని వారు చెబుతున్నారు. సమాచారం సేకరిస్తున్నారు. గతకొన్ని రోజులుగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలో సర్వే కొనసాగుతోంది. సీఎం కేసీఆర్ 4వ విడత సర్వే చేపిస్తానని ఎమ్మెల్యేలకు ఇదివరకే తెలిపారు. అదే కాకుండా కేంద్ర ప్రభుత్వంతో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు ఆయా రాష్ట్రాలలో ఈ సర్వేలు చేపిస్తున్నారు. తాము అధికారంలో లేని రాష్ట్రాలలో బలమైన నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. వీటితో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా రాష్ట్రంలో ఈ సర్వేలో చేపిస్తున్నారు. ఇవి ఏ సర్వేలో స్పష్టం చేయకున్నా జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలతో పాటు మహిళల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. గతంలో లాగా కేవలం అభిప్రాయాలే కాకుండా సమగ్రంగా నియోజకవర్గ ముఖచిత్రం వచ్చే విధంగా సమాచారం సేకరిస్తున్నారు. ఈ రెండు జిల్లాల పరిధిలో అందరూ టీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఉన్నారు. స్థానిక సంస్థలలో వారే ఉన్నారు. ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఏ విధమైన స్పందన ఉందో వివరాలు తీసుకుంటున్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎంతమందికి తెలుసో వివరాలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఆరాతీస్తున్నారు. అధికార పార్టీకి ధీటుగా ఆయా నియోజకవర్గాలలో ప్రతిపక్ష పార్టీ నేతలు ఎవరు ఉన్నారో వివరాలు తీసుకుంటున్నారు. వారు గతంలో ఎమ్మెల్యేలుగా, ఎంపీగా ఉన్నారా వంటి వివరాలు సేకరిస్తున్నారు. పార్టీ నేతలైతే ఎంత ప్రభావం. ఆయా మండలాల నియోజకవర్గాలలో కలిగి ఉన్నారో తెలుసుకుంటున్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులతో పాటు నేతలలో బీసీ, ఎస్సీ, ఎస్టీలలో బాగా ప్రభావం ఉన్న నేతలు ఎంత మంది ఉన్నారో వారి వివరాలు తీసుకుంటు న్నారు. ఒక బృందంగా కాకుండా ఇద్దరు లేదా ముగ్గురు కలిసి జనం ఉండే ప్రాంతాలకు వెళ్లి ఈ వివరాలను సేకరిస్తున్నారు. ఎక్కువగా ఆయా గ్రామాల పరిధిలోని బస్టాండ్ అడ్డాలు, టీస్టాండ్‌లు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఈ వివరాలు తీసుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో వారు ఆసక్తిగా వివరాలు చెపుతున్నా మరికొన్ని గ్రామాల్లో ముక్తసరిగా సమాధానాలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. సర్వే చేసేవారు మాత్రం ఓపికగా ఈ వివరాలను తీసుకుంటున్నట్లు సమాచారం. వారికి కావాల్సినవి వచ్చిన తర్వాత మాట్లాడిన వారి ఫోన్ నెంబర్లు కూడా తీసుకుంటున్నారు. ఈ సర్వే ఏ సంస్థదో తెలవకున్నా వచ్చే ఎన్నికల కోసమే ఇది జరుగుతున్నట్లు తెలుస్తుంది. దాదాపు పది అంశాలపై సేకరిస్తున్నాడటంతో ఎన్నికల కోసమేనని పలువురు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికలు అధికార పార్టీతో పాటు అన్ని పార్టీలకు కీలకం కానుండటంతో ఈ వివరాలు సేకరిస్తున్నట్లు పలువురు నేతలు అనుమానిస్తున్నారు. ఈ సర్వేలతో అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు మాత్రం మరింత పనిచేసే విధంగా ఉపయోగపడనుంది.

తెలంగాణ సస్యశ్యామలం కోసమే..

కాళేశ్వరం పథకం

● రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం : జిల్లా ఎంపీ కవిత



నందిపేటలో స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కవిత

నంది పేట: తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికే ప్రభుత్వం కాళేశ్వరం పథకాన్ని చేపట్టిందని నిజామాబాద్ ఎంపీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం మండలంలో వివిధ అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతోనే సాధ్యమని అన్నారు. 60 యేళ్ళ పాలనలో ఎవరూ చేపట్టని సంక్షేమ, అభివృద్ధి పథకాలను కేసీఆర్ చేపడుతున్నారని తెలిపారు. అందులో భాగమే శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకం అని కవిత చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని అభివృద్ధి తెలంగాణలోనే జరుగుతుందని, అందుకు కేసీఆర్ 18 నుంచి 20 గంటలు పని చేస్తున్నారని తెలిపారు. అందులో అధికారులను సైతం భాగస్వాములుగా చేశారని చెప్పారు. పునరుజ్జీవ పథకం పనులు పూర్తయితే నిజామాబాద్ జిల్లాలో లక్షా 25వేల ఎకరాలకు రెండు పంటలకు పుష్కలంగా సాగు నీరు అందుతుందని చెప్పారు. కుల వృత్తులే ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అందుకే గొల్ల కుర్మలకు 75 శాతం సబ్సిడీపై గొర్రెల పంపిణీ చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు లబ్ధిదారులకు 14 లక్షల యూనిట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. మిషన్ కాకతీయ పేరుతో చెరువులను పునరుద్ధరించి 45వేల చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. దీంతో గంగాపుత్రులకు 4వేల కోట్ల సంపద చేకూరుతుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలలో ప్రసవం జరిగితే రూ.12 వేలు, ఆడ పిల్ల జన్మిస్తే రూ.వెయ్యి అదనం రూ.3వేలు విలువ చేసే కేసీఆర్ కిట్ అందిస్తున్నట్లు కవిత వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి రూ.400 కోట్లతో ఆరోగ్య లక్ష్మీ, హాస్టల్ వసతితో డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గర్భిణులను ఆస్పతుల్రకు తీసుకువెళ్ళేందుకు 102ను రూపొందిస్తున్నట్లు ఎంపీ కవిత వెల్లడించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, ఎంపీపీ యమున, జెడ్పీటీసీ సభ్యురాలు డాంగే స్వాతి, మండల పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ చైర్మెన్లు పాల్గొన్నారు.

జడ్పీకి నిధులు మంజూరు చేయాలని..

పంచాయతీరాజ్ శాఖ మంత్రికి వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న జడ్పీ చైర్మన్, సభ్యులు

ఖిల్లా : జిల్లా పరిషత్ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి విన్నవించాలని రాష్ట్ర పంచాయత్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావ్‌ను జడ్పీ చైర్మన్ దఫెదార్ రాజు, సభ్యులు కోరారు. మంగళవారం కామారెడ్డికి వచ్చిన మంత్రి జూపల్లిని జడ్పీ చైర్మన్ దఫెదర్‌రాజు, సభ్యులు కలిసి విన్నవించారు. తమకు నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా పరిషత్‌కు నేరుగా నిధులు వచ్చేవని ప్రస్తుతం జిల్లా పరిషత్ పాలకవర్గం ఏర్పడి మూడేళ్ళు గడిచిన నిధులు మంజూరు కాలేదని మంత్రికి వివరించారు. నిధులు, విడుదలు అనే నినాదంతో గతంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని సైతం అధికార పార్టీ సభ్యులు బహిష్కరించారు. ప్రభుత్వం స్పందించేలా తమ గోడును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని వారు కోరారు. 2005 ఉపాధి హామీ చట్టం ప్రకారం జిల్లా పరిషత్‌కు నిధులు కేటాయించాలని వారు తెలిపారు. నిధులు లేకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు కూడా చేపట్టడానికి జిల్లా పరిషత్ సభ్యులకు ఆస్కారం లేకుండా పోయిందని మంత్రికి వివరించారు. నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని కోరారు. ఇందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ నాయకులు, అధికారులతో మాట్లాడి నిధుల మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసినవారిలో చైర్మన్ దఫేదర్ రాజుతో పాటు సభ్యులు తానాజీరావ్ , విజయభాస్కర్, మధుసూధన్‌రావ్, రమేశ్,రాజేశ్వర్‌రావ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ. 100, 50నోట్లు రద్దు అంటూ వదంతులు

● తప్పుడు ప్రచారంతో ప్రజల్లో ఆందోళన



బోధన్: పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం మంచిని ఎంత చే కూరుస్తుందో.. అదే స్థాయిలో చెడునూ కలిగిస్తోంది. పెరుగుతున్న టెక్నాలజీ మానవజీవితంపై తీవ్రప్రభావాన్నే చూపుతోంది. సోషల్ మీడియాలో గత రెండురోజులుగా వంద, యాభైరూపాయల నోట్లు రద్దయినట్లు జరుగుతున్న ప్రచారం సామాన్య జనాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. వంద, యాభై రూపాయల నోట్ల రద్దు వదంతుల వ్యవహారం మార్కెట్లో తీవ్ర చర్చానీయాంశంగా మారింది. గతంలో ఐదువందలు, వెయ్యిరూపాయల నోట్లను ప్రభుత్వం రద్దు చేసినప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మీడియాలో మాట్లాడుతున్న అప్పటి వీడియోలను మార్ఫింగ్ చేసి ఐదువందల పక్కన ఒక సున్నను, వెయ్యి పక్కన ఒక సున్నను తొలగించి అప్పటి వీడియో క్లిపింగ్‌లను సోషల్ మీడియాలో ఉంచి యాభై, వంద రూపాయల నోట్లు రద్దయ్యాయంటూ ప్రచారపర్వం ప్రారంభమైంది. ఈ అర్ధరాత్రి నుంచే నోట్ల రద్దు కొనసాగుతుందని అక్టోబర్ మాసం లోపు ఈ నోట్లను ఖాతాదారులు తమ అకౌంట్‌లలో వేసుకోవచ్చని ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వ్యవహారంతో సామాన్యజనంలో గందరగోళం నెలకొంది. ఐదువందలు, వెయ్యి రూపాయల నోట్లు రద్దుషాక్ నుంచి సామాన్య జనం తేరుకోకముందే యాభై, వంద రూపాయల నోట్లు రద్దయ్యాయంటూ వదంతులు వ్యాపించడం సోషల్ మీడియాలో తీవ్రంగా ప్రచారం కొనసాగుతుండటం సర్వత్రా చర్చానీయాంశమైంది. కొద్దిరోజుల క్రితం పదిరూపాయల నాణేల విషయంలో సైతం ఇలాంటి తప్పుడు ప్రచారమే కొనసాగింది. పదిరూపాయల నాణేలను ప్రభుత్వం నిలిపివేసిందని ఈ నాణేలు చెలామణి కావని మార్కెట్లో సోషల్‌మీడియాలో తీవ్ర ప్రచారం జరిగింది. ఈ ప్రచారం కారణంగా సుమారు నాలుగైదు నెలల పాటు మార్కెట్లో పది రూపాయల కాయిన్ అంటే అందరు జంకాల్సిన పరిస్థితి వచ్చింది. పదిరూపాయల నాణేం ఇప్పటికి మార్కెట్లో పూర్తిస్థాయిలో చెలామణిలో లేదంటే ఈ తప్పుడు ప్రచారం ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. అలాంటి వదంతులే మళ్లి యాభై, వందరూపాయల నోట్ల విషయంలో మొదలైంది. ఈ నోట్లను రద్దు చేశారంటూ ప్రచారం చేస్తుండటం మార్కెట్‌వర్గాలను కలవరానికి గురి చేస్తుంది. ఈ వ్యవహారంపై సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారంపై బ్యాంకర్లు విస్తృతస్థాయిలో ప్రచారం చేయడంతో పాటు ఎక్కడికక్కడే ఈ ప్రచారాన్ని నిలవారించాల్సి ఉంది. లేనట్లయితే వంద, యాభూ రూపాయల నోట్లపై తప్పుడు ప్రచారం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్కెట్ సైతం ఒడిదుడుకులను ఎదుర్కొనే అవకాశం ఉంది. సోషల్‌మీడియాలో యాభై, వంద రూపాయల నోట్లపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రతి ఒక్కరు నిలువరించడంతో పాటు ఈ వదంతులను ఎక్కడికక్కడ ఖండించాల్సిఉంది. నోట్లరద్దు ప్రచారంపై వదంతులపై తీవ్రస్థాయిలో ప్రచారం చేపట్టాల్సి ఉంది. అధికారులు సైతం వదంతులను అరికట్టేలా చూడాలి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇక బ్యాంకుల ద్వారానే కూలి డబ్బులు



- ఇప్పటికే చర్యలు చేపట్టిన సర్కారు
- కూలీల బ్యాంకు ఖాతా వివరాల సేకరణ

ఆంధ్రజ్యోతి, కామారెడ్డి: గ్రామాల్లో వలసలను నిరోధించేందుకు.. గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి కల్పించేందుకు.. వ్యవసాయ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది నిధులను కేటాయిస్తోంది. ఉపాధిహామీ పథకంలో పారదర్శకత కోసం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. ఈ పథకంలో అవకతవలకు చెక్ పెట్టేందుకు ఆధార్ అనుసంధానం, బ్యాంకు ఖాతాల ద్వారానే నగదు చెల్లింపులతో పాటు పనులను జియో ట్యాగింగ్ చేస్తోంది. ఇకపై కూలీలు డబ్బుల కోసం గంటల తరబడి పోస్టాఫీసుల వద్ద నిరీక్షించే పరిస్థితికి చెక్ పెట్టేందుకు కూలీల డబ్బులను బ్యాంకు ఖాతాలో జమా చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఉపాధిహామీ పనులు చేసే కూలీలకు బ్యాంకు ఖాతాలు తెరిచే పనిలో సంబంధిత శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. డిసెంబర్ నాటికి కూలీలతో బ్యాంకు ఖాతాలు తీయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

● జిల్లాలో 3.96 లక్షల మంది కూలీలు..

కామారెడ్డి జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద 3.96లక్షల మంది పనులు చేస్తున్నారు. జిల్లాలో 2 లక్షల 14వేల 695జాబ్ కార్డులు ఉన్నాయి. మండలాల వారీగా బాన్సువాడ 13,135. భిక్కనూరులో 15,149, బిచ్కుందలో 15,899, బిర్కూర్‌లో 12,053, దోమకొండలో 12,630, గాంధారిలో 16734, జుక్కల్‌లో 12,909, కామారెడ్డిలో 8454, లింగంపేట్‌లో 13682, మాచారెడ్డిలో 15027, మద్నూర్‌లో 12065, నాగిరెడ్డిపేట్‌లో 7957, నిజాంసాగర్‌లో 9278, పిట్లంలో 13,180, సదాశివనగర్‌లో 13,597, తాడ్వాయిలో 12,474, ఎల్లారెడ్డిలో 9145 జాబ్ కార్డులు ఉన్నాయి.

● ఖాతా ఉంటేనే కూలీ డబ్బులు

ఉపాధిహామీ పనులు చేసే కూలీలకు బ్యాంకు ఖాతా ఉంటేనే డబ్బులు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కూలీలకు డబ్బులు చెల్లించడంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు, గంటల తరబడి పోస్టాఫీసుల ఎదుట డబ్బుల కోసం కూలీలు నిరీక్షించకుండా నేరుగా బ్యాంకు ఖాతాలో జమా చేయాలని నిర్ణయించింది. ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. జాబ్ కార్డులకు, బ్యాంకు ఖాతాలకు ఆధార్‌ను అనుసంధానం చేసినా కూలి చెల్లించే అవకాశం ఉంది. ఆధార్ అనుసంధానం లేకుంటే కూలీలు ఎంత పని చేసినా డబ్బులు అందే అవకాశం లేదు. బోగస్ కూలీలకు ఏరివేయడమే లక్ష్యంగా ప్రతికూలీ ఆధార్ అనుసంధానం కోసం సమ్మతి పత్రాన్ని సమర్పించాలని ఆదేశాలు అందడంతో గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులను నిర్వహించడానికి ఉపాధిహామీ పథకం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపాధి హామీ అధికారులు రూపొందించిన ఫామ్‌లో సంతకాలు చేసి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని అందించాల్సి ఉంది. అలాగే ఉపాధి కూలీలు బ్యాంకు ఖాతాలు లేనివారికి కొత్తగా ఖాతాలను తీయించనున్నారు. బ్యాంకు ఖాతాకు కూడా ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉంటుంది. వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత బ్యాంకు ఖాతాలో డబ్బులు వేయనున్నారు.

● ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు చెక్..

ఉపాధి హామీ పథకానికి ఆధార్‌ను అనుసంధానం చేయడం, బ్యాంకు ఖాతాలలో డబ్బులను నేరుగా జమ చేసినట్లయితే అక్రమాలకు తావు ఉండదని భావించిన కేంద్రం ఆధార్ అనుసంధానంతో పాటు కూలీలకు బ్యాంకు ఖాతాలు తెరిపించనుంది. ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు చాలా చోట్ల అవకతవకలు వెలుగు చూశాయి. పని చేయకుండా డబ్బులు దండుకున్న సంఘటనలు ఉన్నాయి. సామాజిక తనిఖీల్లో పలు అక్రమాలు బట్టబయలయ్యాయి. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉపాధి కూలీల జాబ్ కార్డులను ఆధార్‌కు అనుసంధానం చేసి బ్యాంకుఖాతాలో కూలీ డబ్బులు జమచేయనున్నారు. కేంద్రం నిర్ణయంతో ఒకరి బదులు మరొకరు పనిచేసే వీలు ఉండదు. పనులు పారదర్శకంగా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. చేసిన పనికి డబ్బులను కూలీ ఖాతాలో నేరుగా జమచేస్తారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు ఇప్పటివరకు తపాలా కార్యాలయాల ద్వారా కూలీ డబ్బులను అందజేసేవారు. ఇకపై కూలీల ఖాతాల్లోకి డబ్బులను పంపిస్తారు. ఈ విధానం వల్ల ఉపాధి హామీ పథకంలో నగదు రహిత లావాదేవిలకు ప్రోత్సాహం అందించినట్లవుతుంది.

ఖాతాలు లేని కూలీలకు బ్యాంకు ఖాతాలు తీయిస్తున్నాం



ఉపాధిహామీలో పని చేసే కూలీలకు బ్యాంకు ఖాతాల ద్వారానే కేంద్ర ప్రభుత్వం డబ్బులను చెల్లించ నుంది. కూలీల డబ్బులు నేరుగా ఖాతాలోకి జమ కానున్నాయి. దీంతో జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల బ్యాంకు ఖాతాలు, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్లు, తదితర వివరాలను సేకరిస్తున్నాం. బ్యాంకు ఖాతాలు లేని వారికి ఖాతాలు తీయించేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద 2.14లక్షల జాబ్ కార్డులున్నాయి. ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కూలీలకు సత్వరమే కూలిడబ్బులు అందనున్నాయి.

- చంద్రమోహన్ రెడ్డి,
డీఆర్డీఏ పీడీ,
కామారెడ్డి

సభలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



● రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మహిళా చైతన్యంతోనే రాష్ట్రాభివృద్ధి

ఆంధ్రజ్యోతి, కామారెడ్డి/ కామారెడ్డి రూరల్/ భిక్కనూరు: మహిళా చైతన్యంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డిలో రూ.కోటితో నిర్మించిన మండల పరిషత్ భవనాన్ని, భిక్కనూరులో గ్రామ పంచాయతీ భవనాన్ని, అదనపు తరగతి గదులను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటే రాష్ట్రానికి బంగారాన్ని తేవడం కాదని, ప్రతీ కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుపడితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. కుటుంబాలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆదాయం రావాలంటే సంపాదనే ముఖ్యం కాదని, ఖర్చులు తగ్గిస్తే కూడా ఆదాయం వచ్చినట్లేనన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు, మద్దతు ధరలు నిర్ణయించేందుకు గాను రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కమిటీలను వచ్చే నెల నుంచే వేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలకే రైతు పంటలకు ధరలు నిర్ణయించే అధికారం కేటాయించనున్నట్లు తెలిపారు. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూపను జిల్లాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో అర్థమయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించకపోవడం వల్లనే ఆర్థిక వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. ఇంగ్లీష్ మీడియంపై మక్కువతో తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి వేలకువేలు ఫీజులు చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లోనే ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు బ్యాంకులు ఇచ్చే రుణాలపై ఆధారపడకుండా స్వశక్తితో ఉపాధిహామీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈజీఎస్‌లో ఉపాధి చూపించాలని కోరితే పట్టించుకోకుంటే సంబంధిత అధికారులే వారికి కూలీడబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయశాఖకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ప్రత్యేకంగా రూ.500 కోట్లను కేటాయించనున్నట్లు తెలిపారు. ఇకనుండి ప్రతి ఎకరాకు రూ. 4 వేలను ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటితో పాటుగా బ్యాంకుల ద్వారా రైతులకు రైతు సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ.6వేల కోట్ల రుణాలను ఇప్పించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో రైతు సర్వే కొనసాగుతుందని, కొన్ని రోజుల్లోనే రైతు సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎంకే ముజీబొద్దీన్, కలెక్టర్ సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, ఎంపీపీ లద్దూరి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


నిజామాబాద్ నగరంలోని కసాబ్‌గల్లీలో పార్వతీపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు


శ్రీ విఘ్నేష్ గణేష్ మండలి ఆధ్వర్యంలో..


ముదిరాజ్ గణేష్‌మండలి, అంబర్‌పేట్


రావూజీ గణేష్ మండలి


మాహిష్మతి గణేష్ మండలి, జవహర్ రోడ్


వర్నిరోడ్‌లో కొబ్బరికాయలతో తయారు చేసిన 18ఫీట్ల గణపతి


బొబ్బిలి వీధిలోని చీర్‌హనుమాన్ గణేష్ మండలి

విఘ్నరాజాయా.. వైవిధ్య రూపాయా..

నిజామాబాద్ నగరంలో వివిధ రూపాల్లో గణనాథుడి ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి. మండళ్ల నిర్వాహకులు ప్రత్యేక ఆకృతులతో విగ్రహాలను తయారుచేయించి అందుకు తగినట్లుగా సెట్టింగ్‌లు వేయించారు. ఈ సెట్టింగ్‌లు నగర వాసులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వైవిధ్య రూపాల్లో కొలువైన గణపయ్యను చూసేందుకు ప్రజలు నిత్యం బారులుతీరుతున్నారు. నగరంలో నానాటికీ వినూత్నరీతిలో గణపతి ఉత్సవాలను నిర్వహించేందుకు మండళ్ల నిర్వాహకులు పోటీపడి మరీ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. -ఫొటోగ్రాఫర్, నిజామాబాద్




కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆకట్టుకుంటున్న సెట్టింగ్


వీక్లీ మార్కెట్‌లోని సిద్ధివినాయక గణేష్ మండలి



పూసలగల్లీ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో..




రాజస్థాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సెట్టింగ్

సోయాకు తెగుళ్లు

రైతు సమాచారం

• పొగాకు లద్దెపురుగుతో దెబ్బతింటున్నసోయా • పంట నష్టపోతున్నామని రైతుల ఆందోళన

బోధన్ : సోయాపంటకు తెగుళ్లు సోకుతున్నాయి. పొగాకు లద్దెపురుగుతో సోయాపంట తీవ్రంగా దెబ్బతింటుంది. నిజామాబాద్ జిల్లాలో సోయాపంటను సాగు చేసిన రైతులు తెగుళ్ల బెడదతో ఆందోళన చెందుతున్నారు. పొగాకు లద్దెపురుగు పంటకు తీవ్రంగా నష్టం చేకూర్చడంతో పాటు పంట దిగుబడిపై తీవ్రప్రభావాన్ని చూపనుంది. పొగాకు లద్దెపురుగుతో దెబ్బతింటున్న సోయా పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది జిల్లాలో సోయాపంటను రైతులు తక్కువగానే సాగు చేశారు. గత ఏడాది సోయాపంట తీవ్రంగా దెబ్బతినడం, ధర ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఈ ఏడాది రైతులు సోయాపంటను వదిలి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించారు. అధికశాతం రైతులు సోయాపంట సాగుకు దూరమయ్యారు. సోయాను వదిలి వరిపంటనే రైతులు సాగు చేశారు. బోధన్ డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్, కోటగిరి, వర్ని, రుద్రూరు మండలాల్లో రైతులు సోయాపంటను సాగు చేశారు. ఆయా మండలాల్లో మెట్టభూములు, ఆరుతడి పంటలు సాగు చేసే భూముల్లో రైతులు సోయాపంటను వేశారు. ఇప్పటి వరకు సోయాపంట ఏపుగా పెరిగి పూతకు వచ్చే దశలో ఉండగా తెగుళ్లు సోకుతుండటం రైతులను ఆందోళనకు గురి చేస్తుంది. బోధన్ మండలంలోని చిన్నమావంది, పెద్దమావంది, కల్దుర్కి, కొప్పర్గ, హంగర్గ, ఖండ్‌గావ్, బికనెల్లి, సిద్దాపూర్, సాలూర, సాలూరక్యాంప్ శివారులలో రైతులు వేలాది ఎకరాలలో సోయాపంటను సాగు చేశారు. సోయాపంటకు పొగాకు లద్దెపురుగుసోకి లద్దెపురుగులు పంటలో కనిపిస్తుండటం రైతులను ఆందోళనకు గురి చేస్తుంది. పొగాకు లద్దెపురుగుతో పంట తీవ్రంగా నష్టపోతుండటంతో రైతులు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. పొగాకు లద్దెపురుగు పంట దిగుబడిపై తీవ్ర ప్రభావాన్ని చూపనుండటంతో రైతులు వ్యవసాయశాఖ సూచనలు, సలహాల కోసం ఎదురుచూస్తున్నారు. పొగాకు లద్దెపురుగు పగటిపూట భూమిలో దాగిఉండి రాత్రివేళ బయటకు వచ్చి పంటపై దాడి చేసే గుణాన్ని కలిగిఉంటుంది. సోయా ఆకులను పూర్తిగా తినివేసి జల్లెడ మాదిరిగా మార్చివేస్తుంది. పొగాకు లద్దెపురుగు సోయాపంటపై తీవ్ర ప్రభావాన్ని చూపనుండటంతో రైతులు దీనిబారి నుండి బయట పడేందుకు క్రిమిసంహారక మందులను పిచికారి చేస్తున్నారు. పొగాకు లద్దెపురుగు సోకిన పంటకు రైతులు ఇమామేక్టివ్‌బెంజోయెట్, అనే మందు 100గ్రాములు, లేదా ఫ్లూబెండిమైడ్ అనే మందును 60గ్రాములు లేదా నోవాల్యురాన్ అనే మందును 200మిల్లి లీటర్లు 200లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారి చేసినట్లయితే పొగాకులద్దెపురుగు నశించిపోయే ఆస్కారం ఉంది.


సోయా పంటను ఆశించిన పొగాకులద్దెపురుగులు


పొగాకులద్దెపురుగు సోకిన సోయాపంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు (ఫైల్)



పొగాకులద్దెపురుగు సోయాపంటలో సోకి నష్టం వాటిల్లేలా చేస్తుంది. రైతులు చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే పురుగును తరిమికొట్టొచ్చు. పొగాకు లద్దెపురుగు సోకినట్లు అనుమానలు ఉంటే రైతులు వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలి. వ్యవసాయశాఖ సిబ్బంది పంట పొలాలకు వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుంది. రైతులు ఇమామేక్టివ్‌బెంజోయెట్, అనే మందు 100గ్రాములు, లేదా

రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి..

ఫ్లూబెండిమైడ్ అనే మందును 60గ్రాములు లేదా నోవాల్యురాన్ అనే మందును 200మిల్లి లీటర్లు 200లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారి చేసినట్లయితే పొగాకులద్దెపురుగు నశించిపోతుంది. సోయాలో పూత రాకపోవడం పట్ల రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు.

-వెంకటేశ్వర్లు, ఏవో బోధన్

కామారెడ్డి పెద్దచెరువుకు జలకళ

ఫొటో న్యూస్

కామారెడ్డి పెద్ద చెరువులో గత కొన్ని రోజుల క్రితం నీరు లేక ఎండిపోయి చెరువులో మట్టి దిబ్బలు కనిపించాయి. గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పెద్ద చెరువు నీటితో నిండి కళకళలాడుతోంది. మరో ఫీటు నీరు వస్తే చెరువు అలుగు పారనుంది.

-ఫొటో గ్రాఫర్, కామారెడ్డి


గత కొన్ని రోజుల క్రితం నీరు లేక వెలవెలబోతున్న కామారెడ్డి పెద్ద చెరువు


నేడు నీటితో కళకళలాడుతున్న దృశ్యం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 2.40,9.00
- ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25
- ASIAN అత్తాపూర్ 1.15,10.20
- ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM
- ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25
- PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15
- PVR మాదాపూర్ - 10.40PM
- PVR పంజాగుట్ట - 4.00PM
- PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM
- INOX బంజారాహిల్స్ - 7.05PM
- INOX కాచిగూడ - 2.05PM
- అమీర్‌పేట్ - 1.40PM
- Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
- Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
- Cinépolis అత్తాపూర్ - 4.30PM
- TIVOLI - 1.20,7.00,10.15
- Cine Planet కొంపల్లి 1.10,7.25PM
- దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
- ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
- MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
- ASIAN హన్మకొండ 7.40, 10.40
- GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
- - వరంగల్ 12.10,3.35,6.45PM
- ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సూపర్ హిట్ బొమ్మ... 2వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
- PVR ఎ/సి - 1.35,7.20,10.20
- PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
- PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
- PVR 10.30,2.20,4.30,7.35,10.45
- INOX ఎ/సి - 2.00,4.35,10.15
- INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
- AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
- SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
- Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
- Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
- Cinépolis ఎ/సి - 1.30,10.20
- Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
- దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
- ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
- ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
- ASIAN - అత్తాపూర్ 1.30,10.20
- ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
- MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
- ASIAN శ్రీదేవి - హన్మకొండ
- GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15

గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 **షెహన్ షా** - హెచ్ఎంటి చింతల్ 9.30

టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM

గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	సీతారామా - మణుగూరు	కేజేఆర్ ఎ/సి భువనగిరి
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	విమల్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - కరీంనగర్	అలంకార్ - సూర్యాపేట	మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీనివాస - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర - నల్గొండ	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	రంగా 70 ఎ/సి - వనపర్తి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	భవాని 70 ఎ/సి - పరిగి	కళాంజలి ఎ/సి - ఇల్లందు

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

- PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
- PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
- PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
- PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
- INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
- INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
- AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
- SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
- Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
- Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
- Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
- TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
- Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
- దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
- ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
- లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
- ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
- ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
- ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
- ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
- Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
- ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
- ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30

మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.15

సప్న - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - కాటేదాన్ 11.15,6.00

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

శారదా - కాప్రా 11.00,2.00

మెట్రో - బహుదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	సాయికృష్ణ ఎ/సి - పరిగి	అశోకా - నిజామాబాద్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తిరుమలగిరి	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - దోర్నకల్
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	రాజశ్రీ ఎ/సి - రాయకల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శాంతి ఎ/సి - కామారెడ్డి	వెంకటేశ్వర - తొర్రూర్	పద్మనాభ - రాయచూర్	లక్ష్మి - మహబూబాబాద్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	సినీమ్యాక్స్ - జహీరాబాద్	శివే 70 ఎ/సి - గంగావతి	కృష్ణ టాకీస్ - సత్తుపల్లి
శాంతి ఎ/సి - మర్రిపెడ	శ్రీనివాస ఎ/సి - తాండూర్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS **రామకృష్ణ** 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
- AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
- SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా - చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా సినిమా - జహనుమా

ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి

శ్రీసాయిరాజా - ముషీరాబాద్

యాదగిరి - సంతోష్‌నగర్

సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్

మెట్రో ఎ/సి - బహదూర్‌పుర

యాకుత్ మహల్ డీలక్స్ - యాకుత్‌పుర

మరియు మీ అభిమాన థియేటర్లలలో

INDRA FILMS RELEASE

విజయవంతమైన 6వ వారం



అంజలి - సికింద్రాబాద్

- PVR - కూకట్‌పల్లి
- - అమీర్‌పేట్
- Cinépolis - కూకట్‌పల్లి
- Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట

లక్ష్మి 70 ఎ/సి - శంకరంపేట్

తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్

శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్

విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం

ASIAN **శ్రీదేవి** మల్టీప్లెక్స్ - హన్మకొండ

GEETHA ASIAN **గీతా** మల్టీప్లెక్స్ - నిజామాబాద్

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

మంత్రి జూపల్లిని కలిసిన పంచాయతీ కార్మికులు

బీర్కూర్: తమ సమస్యలను పరిష్కరించి తమకు 010 గ్రాంటు ద్వారా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని గ్రామపంచాయతీ కారోబార్లు, పారిశుధ్య కార్మికులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం కామారెడ్డిజిల్లా కేంద్రానికి మంత్రి విచ్చేసిన సందర్భంగా నసురుల్లాబాదు, బీర్కూర్ మండలాలకు చెందిన గ్రామపంచాయతీ కారోబార్లు, పారిశుధ్య కార్మికులు కామారెడ్డికి తరలివెళ్లి మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.

రహదారికి మరమ్మతులు చేపట్టరా?

⋄ పూర్తిగా ధ్వంసమైన నసురుల్లాబాద్- బీర్కూర్ రోడ్డు ⋄ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్న స్థానికులు ⋄ స్పందించని ఆర్అండ్బీ అధికారులు

జర దేఖో!!




రోడ్డుపై ఏర్పడిన గుంతలు ఇలా..

బీర్కూర్: నసురుల్లాబాద్ ఎక్స్‌రోడ్డు నుంచి బీర్కూర్ వరకు గల ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైంది. మోకాలి లోతు గుంతలు ఏర్పడి అడుగు తీసి అడుగు వేయలేనంత అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టన్నట్లు వ్యవహారిస్తున్నారు. అధికారుల తీరుపై రెండు మండలాల ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. నసురుల్లాబాద్ ఎక్స్‌రోడ్డు నుంచి బీర్కూర్ వరకు 8 కిలోమీటర్ల ప్రధాన రహదారి ఉంది. ఈ రహదారి ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోకుండా పోయింది. ఈ రహదారికి అప్పుడప్పుడు చిన్నచిన్న మరమ్మతులు చేపట్టి పెద్ద మొత్తంలో ప్రభుత్వ ధనాన్ని అధికారులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రహదారిని రెండు పలకల రోడ్డుగా విస్తరించేందుకోసం ప్రభుత్వం గత సంవత్సరం రూ. 10 కోట్లు మంజూరు చేసింది. సదరు కాంట్రాక్టరు టెండర్‌లో ఈ పనిని దక్కించుకుని సంవత్సరం గడిచింది. నిధులు మంజూరై సంవత్సరం గడుస్తున్నా సదరు కాంట్రాక్టరు ఈ పనులు చేపట్టకపోవడం గమనార్హం. ఈ విషయమై పలు మార్లు మండల సర్వసభ్యసమావేశంలో సదరు అధికారులపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కొన్ని రోజుల నుంచి సదరు కాంట్రాక్టరు కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నాడు. పనులు అడ్డగోలుగా చేపట్టడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి పనులు పూర్తి కావాలంటే మరో సంవత్సరం పట్టేలా ఉందని పలువురు పేర్కొంటున్నారు. అప్పటి వరకైనా సంబంధిత అధికారులు ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల మోకాలి లోతు గుంతల్లో నీరు నిలిచి రహదారి స్విమ్మింగ్ ఫూల్‌ను తలపిస్తోంది. నసురుల్లాబాద్‌నుంచి బీర్కూర్‌కు వెళ్లాలంటే అరగంటకుపైగా సమయం పడుతోంది. ప్రతీ రోజు వివిధ శాఖల అధికారులు, ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణించేందుకు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు , భారీ వాహనాలు ప్రయాణిస్తుండడం వల్ల గుంతల్లో పడి తరుచు రిపేర్లు వస్తున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండడంపై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ప్రస్తుతం రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

'కాకతీయ-3'లో 9 చెరువులకు నిధులు



భూమన్న, ఇరిగేషన్ ఏఈ, బీర్కూర్

ఆంధ్రజ్యోతి: బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల పరిధిలో ఎన్ని చెరువులు, కుంటలు, మత్తడిలున్నాయి ?

ఏఈ: రెండు మండలాల పరిధిలో 50 చెరువులు, కుంటలు, మత్తడులున్నాయి.

ఆంధ్రజ్యోతి: మిషన్ కాకతీయ కింద మొదటి, రెండో విడతల్లో ఎన్ని చెరువులు మంజూరయ్యాయి ? ఎన్ని చెరువులు పూర్తి చేశారు ?

ఏఈ: మొదటి విడత కింద 11 చెరువులు మంజూరు కాగా, 10 చెరువుల పనులు పూర్తయ్యాయి. రెండో విడతలో 22 చెరువులు మంజూరు కాగా, 10 చెరువుల పనులు పూర్తయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మూడో విడతలో ఎన్ని చెరువులకు మంజూరు వచ్చింది ? ఎంత మేర నిధులు మంజూరయ్యాయి ?

ఏఈ: మూడో విడతలో 9 చెరువులకు మంజూరు వచ్చింది. ఈ చెరువుల పనుల కోసం ప్రభుత్వం రూ. 5.56 కోట్ల నిధులు మంజూరు చేసింది.

ఆంధ్రజ్యోతి: నిధులు మంజూరై రోజులు గడుస్తున్నా పనులు ఎందుకు చేపట్టడం లేదు. ఎప్పుడు చేపడతారు ?

ఏఈ: వర్షాలు కురుస్తుండడం వల్ల చెరువు పనులకు ఆటంకం ఏర్పడింది. వర్షకాలం అనంతరం పనులు ప్రారంభిస్తాం.

లెన్స్ స్టోరీ

తాగునీరు పట్టుకునేదెలా?



నసురుల్లాబాదు మండలం నాచుపల్లి గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చడానికి బోరుబావిలో సింగల్‌ఫేజ్ మోటారును ఏర్పాటు చేశారు. స్థానిక మహిళలు ఆ బోరు మోటారు వద్ద బట్టలు ఉతుకుతున్నారు. దీంతో తాగునీరు పట్టుకునేందుకు వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి బోరుమోటారు వద్ద బట్టలు ఉతకకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- బీర్కూర్

'ఉర్దు మీడియం కళాశాలలో ఖాళీలను భర్తీ చేయాలి'



రాస్తారోకో చేస్తున్న విద్యార్థినులు

బాన్సువాడ: పట్టణంలోని ప్రభుత్వ ఉర్దు మీడియం జూనియర్ కళాశాలలో లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులు మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అక్బర్, ఆఫీజ్‌కాన్, మోయిజ్‌ఖాన్, ఆశంఖాన్, ఉబాయిద్ తదితరులున్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

బాన్సువాడ: మండలంలోని ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. రాంసుబ్బారెడ్డి లు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు ప్రజాప్రతినిధులు గణేష్ నిమజ్జనంలో పాల్గొన్నారు.

'సీపీఎస్ అంతం.. ఉపాధ్యాయుల పంతం'

బాన్సువాడ టౌన్: సీపీఎస్ అంతం.. ఉద్యోగ, ఉపాధ్యాయుల పంతమని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబరు 1, 2004 తర్వాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం శాపంలా మారిందన్నారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విఠల్‌యాదవ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, బిచ్కుంద అధ్యక్షుడు శ్రీనివాస్, బాన్సువాడ అధ్యక్షుడు వెంకాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన ఆర్టీసీ కార్మికుల దీక్షలు

బాన్సువాడ టౌన్: బాన్సువాడ - నిజామాబాద్ రూట్‌లో సింగిల్ క్రూ ఓటీ డ్యూటీలుగా మార్చిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులను యథావిధిగా స్పెషల్ ఆఫ్ సర్వీసులుగా నడపాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం ఐదో రోజుకు చేరుకున్నాయి.

బీజేపీ నేతల మద్దతు...

సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన రిలే దీక్షకు బాన్సువాడ బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్, తుప్తి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

బాన్సువాడ: మండలంలోని ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కళాశాలలో జతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగ పాసుబుక్‌పై తహసీల్దార్ విచారణ

బీర్కూర్: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన హన్మంత్ రెడ్డి అనే రైతు దొంగ పాసుబుక్కులు సృష్టించి రెండు బ్యాంకులలో పంట రుణాలు పొందాడనే ఫిర్యాదు మేరకు మంగళవారం తహసీల్దార్ కిష్త్యానాయక్ విచారణ చేపటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారం గ్రామానికి చెందిన హన్మంత్‌రెడ్డి అనే రైతు తన పొలానికి సంబంధించిన పాసుబుక్, టైటిల్ డీడీలకు కాపీలను తయారు చేయించి రెండు బ్యాంకులలో పంట రుణాలు పొందాడని తెలిపారు. గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైతునగర్ ఎస్‌బీఐ బ్యాంకు, మిర్జాపూర్‌లోని సహకార సంఘంలో దొంగ పాసు బుక్‌లకు సంబంధించి విచారణ చేసినట్లు ఆయన తెలిపారు.

'శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి'

బీర్కూర్: హిందూ, ముస్లిం సోదరులు ఐక్యమత్యంగా ఉండి పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాన్సువాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నసురుల్లాబాదు మండలం దుర్కి గ్రామంలోని చావడిలో గ్రామస్థులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. గణేశ్ నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , ప్రజలు , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దామరంచలో రెవెన్యూ రికార్డుల పరిశీలన

బీర్కూర్: రైతు సమగ్ర సర్వేలో భాగంగా మంగళవారం బీర్కూర్ తహసీల్దార్ కిష్త్యానాయక్ దామరంచ గ్రామంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సర్వేలో భాగంగా రైతుల పట్టాఖాతాల్లో ఉన్న వివరాలను 1బీ పహానీలు, కాస్రా పహానీలతో సరిచూస్తున్నామని అన్నారు. ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుతామన్నారు.

పిట్లంలో పంట తెగుళ్ల పరిశీలన

పిట్లం: మండల కేంద్రంలో వరి పంట తెగుళ్లను మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి కిషన్ పరిశీలించారు. వ్యవసాయరైతుల పంట సాగు చసే సమయంలో ఎరువు సరియైన సమయానికి వేయాలని, పంట తెగుళ్ల ఏర్పడితే వెంటనే తమకు తెలియపర్చాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతులకు తెగుళ్ల నివారణకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రైతు రుణాలపై ప్రత్యేక దృష్టి



జయశంకర్,
ఆంధ్రా బ్యాంక్ మేనేజర్, మద్నూర్

ఆంధ్రజ్యోతి: పంట రుణాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?
మేనేజర్: బ్యాంకుకు వస్తున్న రైతులందరికీ ఖరీఫ్ రుణాలు అందజేస్తున్నాం. పాత రుణాలను రెన్యూవల్ చేస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు రైతులకు ఎంత మేర పంట రుణాలందజేశారు ?
మేనేజర్: పంట రుణాల కింద రైతులకు ఐదు రూ. కోట్లు రుణాలను అందజేశాం.
ఆంధ్రజ్యోతి: మీ బ్యాంకు పరిధిలో ఎంత మంది ఖాతాదారులున్నారు ?
మేనేజర్: బ్యాంకు పరిధిలో ఇంత వరకు ఏడు వందలకు పైగా ఖాతాదారులున్నారు.
ఆంధ్రజ్యోతి: ఎటువంటి రుణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ?
మేనేజర్: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్రా, స్వయం సహాయక మరియు రైతు రుణాలపైనే దృష్టి సారించి రుణాలను అందజేస్తున్నాం.

లెన్స్ స్టోరీ

గుంతలు పూడ్చరూ..



జాతీయ రహదారిపై పడిన గుంతపై పెట్టిన టైరు

మండల కేంద్రం గుండా వెళ్లే జాతీయ రహదారిపై గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. రోజుకు వేలాది లారీలు వచ్చిపోయే రహదారిపై గుంత ఏర్పడడంతో వాహనదారులు జంకుతున్నారు. గుంత ప్రమాదకరంగా మారడంతో దానిపై టైరు పెట్టి రెడ్ కలర్ బట్ట వేసి ఉంచారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

- మద్నూర్

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

● మద్నూర్ మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డుపైనే పారుతున్న మురికి నీరు ● పట్టించుకోని అధికారులు



మద్నూర్ మండలంలో రోడ్డుపై నిలిచిన మురికి నీరు

మద్నూర్ : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, అపరిశుభ్రంగా ఉండడంతో గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మండలంలోని మొగా, సుల్తాన్‌పేట్, మారేపల్లి గ్రామాల్లో మురికి కాలువలు లేక పోవడంతో మురికి కాలువలు రోడ్డుపైనే ప్రవహిస్తు దుర్గంధం వెదజల్లుతున్నాయి. మారుమూల గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్థంగా తయారై ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ప్రజలకు మురికి కాలువలు నిర్మించినట్లయితే రోడ్డుపై మురికి కాలువలు ఉండవని వాటి ద్వారా దోమలు పెరిగిపోతున్నాయి. మండలంలోని 36 గ్రామాల్లో ఏ గ్రామంలో కూడా వందశాతం మురికి కాలువలు నిర్మించిన దాఖలాలు లేవు. ప్రతి గ్రామంలో ఎక్కడో ఒక దగ్గర మురికి కాలువలు రోడ్డుపై ప్రవహిస్తు కన్పిస్తుంది. అంతే కాకుండా మురికి కాలువలు సకాలంలో తొలగించకపోవడంతో మురికి నీళ్లు రోడ్డుపైకి వస్తున్నాయి. సుల్తాన్‌పేట్, మొగా, డోంగ్లి , గ్రామాల్లో తాగునీళ్ల పట్టుకునే కుళాయిల వద్ద మురికి పేరుకుపోయి కూపంగా మారినా పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్తులు ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంత్రాల్లో పారిశుధ్యంపై దృష్టి సారిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

మురికి కాలువలు నిర్మించండి సారూ..

- పంచశీల, మారేపల్లి

గ్రామాల్లో మురికి నీళ్లు రోడ్డుపై ప్రవహించకుండా మురికి కాలువలు నిర్మించాలి. ఇళ్ల ముందు మురికి ఉన్నట్లయితే తొలగించుకుంటాం. రోడ్డపై మురికి ఎవరూ తొలగిస్తారు. ప్రభుత్వం గ్రామాల్లో కాలువలు నిర్మించి, పారిశుధ్య కార్మికులతో తొలగించాలి.

కుళాయిల వద్ద ప్లాట్‌ఫాం నిర్మించాలి..

- రమా, మొగా

గ్రామపంచాయతీ వారు ప్రభుత్వం కుళాయిల వద్ద ప్లాట్‌ఫాం నిర్మించినట్లయితే మురికి కాకుండా చూస్తాం కానీ వారే ప్లాట్‌ఫాం నిర్మించకుండా కుళాయి మురికి వద్ద ఉన్న పట్టించుకోవడం లేదు. అలాంటప్పుడు మేము ఎలా పరిశుభ్రం చేయాలి.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- వీఆర్వోల సంఘం రాష్ట్ర నాయకుడు హన్మాండ్లు

బీర్కూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని రెవెన్యూ అధికారులు, సిబ్బంది డిమాండ్ చేశారు. మంగళవారం నసురుల్లాబాదు మండల కేంద్రంలో తహసీల్దార్ సంజయ్‌రావుకు సామూహిక సెలవు పత్రాన్ని రెవెన్యూ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం రాష్ట్ర నాయకుడు హన్మాండ్లు మాట్లాడుతూ 2004 నుంచి సీపీఎస్ విధానాన్ని కేంద్ర, ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీంతో 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు ఎలాంటి పెన్షన్ లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ..

మద్నూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు సీపీఎస్ నిరసన కార్యక్రమాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణలో ఉద్యోగులు శ్రీకాంత్, రమేష్, శ్రీరాములు, నరహరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం: మండల కేంద్రంలో మంగళశారం తహసీల్ కార్యాలయం వద్ద టీఎన్‌జీవోస్ ఉద్యోగులు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో కోశాధికారి, డిప్యూటీ తహసీల్దార్ సంగమేశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు నూతనంగా నియ మించిన వారికి సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, శంకర్, గోపాల్, బస్వయ్య, టీఎన్‌జీవో అధికారులు ఆర్ఐ శీతల్ , ఏఈవో వీణ, లావణ్య శివరాం, వీఆర్వో శంకర్, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారులకు ఉపాధి: ఎంపీపీ

పిట్లం: గుడుంబా విక్రయదారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని సంకల్పించిందని ఎంపీపీ రజనీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన బుర్రెం సాయిలు, గైని సావిత్రి, బాలయ్యకు ఉపాధి నిమిత్తం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఇన్‌చార్జి ఎంపీడీవో మల్లికార్జున, ఎంసీవో రవిగౌడ్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

టాటిపత్రీల పంపిణీ

జుక్కల్: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ప్రభుత్వం ద్వారా సరపరా అయ్యే టాటిపత్రీలను జుక్కల్ జడ్పీటీసీ మాదవ్‌రావు దేశాయ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో లక్ష్మణ్, సాయి సుమన్, విశాల్‌లు పాల్గొన్నారు.

బిచ్కుంద గోశాలకు పశువుల తరలింపు

మద్నూర్: ఇటీవల మద్నూర్‌లో పోలీసులు పట్టుకున్న పశువులను బిచ్కుంద మఠ సంస్థాన్‌కు చెందిన గోశాలకు తరలించారు. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న 55పశువులను మద్నూర్ పోలీస్ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్న విషయం పాఠకులకు విదితమే. పట్టుకున్న పశువుల లో మూడు మృతి చెందగా మిగిలిన 52 పశువులను కోర్టుకు సమర్పించగా న్యాయమూర్తి వాటిని సంరక్షించే గోశాలకు తరలించాలని ఆదేశించడంతో మంగళవారం ఎస్సై కాశీనాథ్ పశువులను బిచ్కుంద మఠ సంస్థాన్ వారికి అప్పగించారు.

సమన్వయ సమితిలతో రైతులకు మేలు

- ఎమ్మెల్యే షిండే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే

పిట్లం: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండగా నిలవాలనే రైతు సమన్వయ సమితిలు ఏర్పాటు చేయనున్నారని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. మంగళవారం ఆయన పిట్లం మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయరంగ అభివృద్ధికి రూ. లక్షా యాభై వేల కోట్లతో కాళేశ్వరం పాలమూరు, డిండి ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నారని, వ్యవసాయ రంగానికి 12 గంటలు విద్యుత్ సరఫరా చేస్తూ మరి కొన్ని రోజులలో 24 గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టారని, తాగు నీరు అందించేందుకు మిషన్ భగీరథతో డిసెంబరు 31 నాటికి ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి, మిషన్ కాకతీయ ద్వారా ఒక్క జుక్కల్ నియోజకవర్గానికి మూడు విడతలుగా 231 చెరువులకు పూర్వవైభవం తేవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కేజీ టు పీజీ విద్య నందించేందుకు 540 గురుకుల పాఠశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ పిట్లం మండల అధ్యక్షుడు వాసరి రమేష్, ఎంపీపీ రజనీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్‌లు వెంకట్‌రాంరెడ్డి, సాయాగౌడ్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్ పట్వారీ, మోహన్‌రెడ్డి, వినయ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి, గోపాల్‌రావు, నర్సాగౌడ్, మండలాల పార్టీ అధ్యక్షులు , ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ కమిటి అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సహకార సంఘాల అభివృద్ధి..

టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందాయని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు, ఎరువుల సరఫరా , పంట రుణాలు ఇచ్చి ఆదుకునున్నారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం పిట్లం మండల కేంద్రంలో సహకారసంఘం గిడ్డంగి ప్రారంభించి మాట్లాడుతూ పిట్లం మండలం రాంపూర్ గ్రామంలో గిడ్డంగి నిర్మాణానికి కృషి చేస్తానని సంఘ రైతులకు అన్ని విధాలా ఆదుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సహకార సంఘాలను ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యాలు కల్పించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం విండో చైర్మన్ గోపాల్‌రావు, డీసీసీబీ చైర్మన్ గంగాధర్ పట్వారీ , సీఈవో సంతోష్‌రెడ్డి, నారాయణరెడ్డి, అశోక్, గౌడ్, విండో చైర్మన్‌లు వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఎంపీటీసీ జగదీష్, టీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

పిట్లం మండల కేంద్రంలో మంగళవారం నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ గంగారం అధ్యక్షతన వార్డు సభ్యులు ఎమ్మెల్యే షిండేను ఈ సందర్భంగా గజమాలతో ఘనంగా సత్కరించారు. పశువైద్యశాల భవనం నిర్మాణం చేపట్టి మాసాలు గడిచినప్పటికీ మంగళవారం ఎమ్మెల్యే షిండే అధికారికంగా ప్రారంభించారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతన పక్కా భవనాల నిర్మాణం చేపడుతోందని ఎమ్మెల్యే షిండే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజనీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు రాములు, శోభా లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి విఠల్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
వివరణ: ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: ఎ
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: డి
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతోవన్ డి) ఫారడే
సమాధానం: సి
వివరణ: బీతోవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలీ బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: బి
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ ఖాళీలు: 2
అర్హత: బీఈ/ బీటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ ఖాళీలు: 65
అర్హత: బీఈ/ బీటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవాత హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్‌ఎస్‌సి ఎస్‌ఆర్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్‌ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ ఖాళీలు: 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ ఖాళీలు: 1
అర్హత: బీఇ/ బీటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) ఖాళీలు: 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ ఖాళీలు: 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ ఖాళీలు: 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ ఖాళీలు: 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనపుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్
5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాలలు

- వర్షానికి తడిసి ముద్దవుతున్నా.. పట్టించుకునే నాథుడే కరువు
- జిల్లాలో 333 పాఠశాలలో.. 629 గదులను గుర్తించిన విద్యాశాఖ
- బిక్కుబిక్కుమంటూ విద్యార్థుల చదువులు

ఎల్లారెడ్డి టౌన్ : విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నామని, మౌళిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని ఇందుకోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని ఊదరగొడుతున్న రాష్ట్ర ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను మాత్రం గాలికి వదిలేసింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు చాలావరకు పాఠశాలలు వర్షాలకు తడిసి ముద్దై కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇంకొన్ని పాఠశాలల్లో పెచ్చులూడిపడుతూ తరగతి గదులలోకి వర్షపు నీరు వచ్చి చేరుతున్నా కనీసం పట్టించుకునే పాలకులు, అధికారులు కరువయ్యారనే చెప్పవచ్చు. జూన్ నూతన విద్యాసంవత్సరంలో సాక్షాత్తు కలెక్టర్ సత్యనారాయణ జిల్లాలోని శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సర్వే చేయాలని వాటి ప్రస్తుత పరిస్థితిని పూర్తి స్థాయిలో నివేధిక రూపంలో ఆయా మండలాలోని ఎంఈవోలతో కలిసి సర్వేను చేసి నివేధికలను అందజేయాలని పంచాయితీరాజ్‌శాఖ అధికారులకు ఆదేశాలిచ్చినప్పటికీ సర్వే ఇప్పటివరకు ఏమాత్రం ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి దర్పణం. మరోవైపు తగిసి ముద్దగా మారిన శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు ఎప్పుడు కుప్పకూలుతాయోనన్న భయంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ తరగతి గదులలో కాలం వెల్లదీస్తున్నారు. మరోవైపు వర్షాకాలం సమీపిస్తుండడం వర్షాలు కురిస్తే శిథిలావస్థలో ఉన్న పాఠశాలల పైకప్పుల నుండి వర్షాపు నీరు కారడం, పై పెచ్చులు ఊడిపడుతూ ప్రమాదభరితంగా మారాయి. గతంలో ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్తి శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులు ఊడిపడి ఓ విద్యార్థి తలకు బలమైన గాయం అయి ఆస్పత్రి పాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఈ పాఠశాలలోని గధులలో పూర్తిగా వర్షపు నీటితో నిండి ఉండడంతో విద్యార్థుల చదువులు ఏమైపోతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఇదే మండలంలోని మాచాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పైకప్పు పూర్తిగా కూలిపోవడంతో వర్షం కురిసిందంటే విద్యార్థులు ఇళ్లకు వెళ్ళిపోవాల్సి దుస్థితి నెలకొంది. జిల్లాలో మొత్తం 1062 పాఠశాలలు ఉండగా అందులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 702, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 131, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 229 ఉన్నాయి. వీటిల్లో 334 పాఠశాలల్లో 629 గదులను పూర్తిగా శిథిలావస్థలో ఉన్నట్లు గుర్తించామని ఇందుకు సంబంధించిన నివేదికలున్నాయని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. వీటిని పూర్తిగా తొలగించి నూతన నిర్మాణాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. కాగా చాలావరకు పాఠశాలలు శిథిలావస్థలో కొనసాగుతున్నాయి. వర్షాకాలంలో పూర్తిగా తడిసి ముద్దై ఏ క్షణంలో కూలుతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది.



ఎల్లారెడ్డి పట్టణంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల

ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు..

శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు గత కొన్నేళ్లుగా ఎలాంటి మరమ్మతులకు నోచుకోకపోవడం, వీటిని పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరి ఏక్షణంలో కుప్పకూలుతాయో తెలియని దయనీయ స్థితిలో ఉన్నారు విద్యార్థులు వారి తల్లిదండ్రులు. అయితే ఇప్పుడు ఇదే విషయం వారిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని అంటున్నారు. భారీగా వర్షాలు కుర్సిస్తే శిథిలమైన పాఠశాల భవనాలలోని గదుల పైకప్పు నుండి వర్షపు నీరు కారడం, తరగతి గదులు నీటితో నిండటం, పెచ్చులూడి పడటం వంటి సమస్యల నడుమ చదువులు కొనసాగించడం ఆందోళనకరమైన అంశమని తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని కొన్ని పాఠశాలలోని విద్యార్థులకు వర్షాలు పడ్డాయంటే వెంటనే పాఠశాలలకు సెలవులు మంజూరు చేస్తున్నారు. విద్యార్థులను ఇళ్లకు పంపించే స్తున్న సంఘటనులున్నాయి. ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న గదులను తొలగించి నూతన నిర్మాణాలను చేపట్టాల్సి ఉన్నా కానీ స్పందించకపోవడం, నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం పట్ల తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



తరగతి గదిలో వర్షపునీరు నిలిచిన దృశ్యం

కామారెడ్డిలో మరో వ్యాపారి పరారీ

- రూ.5 కోట్లకు కుచ్చు టోపీ
- ఆందోళనకు గురవుతున్న బాధితులు

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరుసగా ఫైనాన్స్ వ్యాపారులు కుచ్చు టోపీ పెడుతున్నారు. గత రెండు నెలల క్రితమే రైతులను, వ్యాపారులను నమ్మించి రూ.16 కోట్లతో ఊడాయించిన మొరం శెట్టి మోహన్ కుమార్ ఘటన మరవకముందే గత నాలుగు రోజుల క్రితం రూ.5 కోట్లకు కుచ్చు టోపి పెట్టి కామారెడ్డికి చెందిన పిప్పిరి శేఖర్ అనే ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారి పరారీలో ఉన్నాడు. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. అతని ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, పౌల్ట్రి వ్యాపారాన్ని నిర్వహించిన శేఖర్ ఎంతో మంచి పేరు సంపాదించాడు. వ్యాపారులు నమ్మి ఫైనాన్స్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టారు. ఫైనాన్స్‌ను మూసి వేసి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఎవరికి చెప్పాపెట్టకుండా బిచాణాఎత్తివేయడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఇతనికి సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్‌లో పౌల్ట్రీ ఫామ్‌లు ఉన్నాయని చెబుతున్నారు. అక్కడ కూడా అతని ఆచూకీ తెలియడం లేదని, ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టి ఉన్నారని బాధితులు వాపోతున్నారు. జిల్లా కేంద్రంలో ఒక ఏడాదిలోనే ఐదుగురు వ్యాపారులు దివాల తీసి బిచాణా ఎత్తివేయడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. కామారెడ్డి పట్టణంలో గత నెలలో డెయిలీ మార్కెట్‌లో గత 16 సంవత్సరాల నుంచి ధాన్యం వ్యాపారం చేస్తూ రైతుల నుంచి వ్యాపారుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి పక్కాగా రైతులను, పలువురు వ్యాపారులను నమ్మించి నిండా మోసం చేసి పరారైన విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' ముందే చెప్పింది. సదరు వ్యాపారి అక్రమ దందాను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా రైతులను, పలువురు వ్యాపారులను మోసం చేసి రూ.16 కోట్లతో ఉడాయించిన సంఘటనను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తేవడంతో బాధితులు అప్రమత్తమయ్యారు. రాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి చెందిన సావసాని యాదవరెడ్డి కోర్టును సోమవారం ఆశ్రయించాడు. దీంతో కోర్టు సిబ్బంది అక్రమ దందా నిర్వహించి ఉడాయించిన వ్యాపారి మోరంశెట్టి మోహన్‌కుమార్‌కు చెందిన కామారెడ్డి పట్టణంలోని డెయిలీ మార్కెట్‌లోని వాణిజ్య దుకాణంతో పాటు అశోక్ నగర్‌లోని స్వంత ఇంటిని సీజ్ చేసి నోటీసులు అతికించిన విషయం తెలిసిందే. ఇంతలోనే మరో ఫైనాన్స్ వ్యాపారి పిప్పిరి శేఖర్ పరార్ కావడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

ఆరోగ్యకరమైన జీవితానికి ఆటలు ఎంతో అవసరం

కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి : ఆర్యోగ్యం, సంతోషం కావాలంటే ఆటలు ఎంతో అవసరమని, నేటి యువత చదువుపేరుతో ఫిజికల్ ఫిట్‌నెస్‌ను మర్చిపోతున్నారని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఆయన మంగళవారం కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కామారెడ్డి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల జూనియర్ ఇంటర్ కళాశాలల అండర్(19) క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఆటలు శారీరక ధృడత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కలుగజేస్తాయన్నారు. శారీరక శ్రమలేకపోతే ఆరోగ్యం క్షీణించిపోతుందని శరీర అవయవాలు శక్తిని కోల్పోతాయని దీంతో మందు బిల్లలతో జీవితం గడపాల్సి వస్తుందని ఆయన తెలిపారు. యువతకు క్రీడల వల్ల మానసికంగా ధృడంగా తయారవుతారని జీవితంలో సంభవించే కష్టసుఖాలను ధైర్యంగా ఎదుర్కొంటారని ఆయన సూచించారు. మంగళవారం జరిగిన వాలీబాల్ పోటీల్లో మొత్తం బాలుర 52టీమ్స్, 34బాలికల టీమ్స్ పాల్గొన్నాయి. బాలికల విభాగంలో బాన్సువాడ మొదటి స్థానంలో నిలవగా, గాంధారి రెండవ స్థానంలో నిలిచినట్లు క్రీడల కార్యదర్శి పీడీ గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వేత, ఇంటర్‌బోర్డు ఉమ్మడి జిల్లాల విద్యాదికారి దాసరి ఒడ్డెన్న, కామారెడ్డి ఇంటర్‌బోర్డు జిల్లా నోడల్ అధికారి నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ శేఖ్ సలామ్, మైవిల్లేజ్, మోడల్ విలేజ్ సంస్థ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కుమార్, జిల్లా లెక్చరర్స్ ఆసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, పీడీ ఆసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్, ప్రయివేటు కళాశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలాజీ, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు పాల్గొన్నారు.